

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

రంగారెడ్డి

శనివారం | నవంబర్ 11 2023 | www.navatelangana.com

కదం తొక్కిన ఎర్ర సైన్యం



- ఎరుపెక్కిన ఇబ్రహీంపట్నం
- దప్పు చప్పుళ్లతో దద్దరిల్లిన నగరం
- అట్టహాసంగా సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య నామినేషన్
- హాజరైన కేంద్రకమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు
- భారీగా తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు
- ర్యాలీలో పాల్గొన్న 90 ఏండ్ల వృద్ధురాలు
- కళాకారుల ఆటపాటలతో భారీ ర్యాలీ
- అందరూ చూపు సీపీఐ(ఎం) వైపే...
- కార్పొరేట్ శక్తులకు.. అణగారిన వర్గాల మధ్య పోరు
- ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి యాదయ్య

ఎర్ర సైనికుల కవాతుతో ఇబ్రహీంపట్నం ఎరుపెక్కింది. డప్పు కళాకారుల డప్పు చప్పుళ్లతో దద్దరిల్లింది. శుక్రవారం సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య నామినే షన్ అట్టహాసంగా సాగింది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి సీపీఐ(ఎం) శ్రేణు లు భారీగా తరలివచ్చారు. ఇబ్రహీంపట్నం పాషా, నరహరి స్మారక కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ భారీ ప్రదర్శనలో అగ్రభాగాన సీపీఐ(ఎం) అభ్యర్థి పి. యాదయ్యతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.నాగయ్య, జాన్ వెస్లీ, జిల్లా కార్యదర్శి కడిగళ్ల భాస్కర్ అగ్రభాగాన నిలిచారు. వీరి వెనుక నియోజకవర్గం నుంచి తరలివచ్చిన ఎర్ర సైన్యం రెడ్‌షర్ట్ ధరించి కవాతు చేశారు. ముందు భాగాన ప్రజా నాట్య మండలి కళాకారులు ఆటలు, పాటలతో ధూంధాంగా ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు డప్పు-చప్పుళ్లతో అలరించారు. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న ఇబ్రహీంపట్నంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

8లో...

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి







సూక్ష్మ పరిశీలకుల పాత్ర కీలకం



- వికారాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణరెడ్డి

నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

పోలింగ్ ప్రక్రియను సమర్థవంతం గా నిర్వహించడంలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర చాలా కీలకమైనదని జిల్లా ఎన్ని కల అధి కారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మద్గుల్ చిటంపల్లి లోని డీపీ ఆర్సీలో ఎన్నికల సూక్ష్మ పరిశీల కులకు పోలింగ్ సరళీపై శిక్షణా కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పోలింగ్ ప్రక్రియ విధానంపై సూక్ష్మ పరిశీలకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన పనులపై తగు సూచనలు, సలహాలు ఇచ్చా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. రీపోలింగ్‌కు ఎలాంటి ఆస్కారం లేకుండా పోలింగ్‌ను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా మనస్థైర్యంతో పనిచేయా లని, జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహాయ సహకారం ఉంటుందని తెలిపా రు. పోలింగ్ కేంద్రంలో విధులు నిర్వహిం చే అధికారులు పరస్పర సహకారంతో సమన్వయంతో పని చేయాలని సూచిం చారు. మాక్ పోలింగ్ నిర్వహించిన తర్వాత అన్ని జాగ్రత్తలు తీసుకొని పోలింగ్ ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియపై ఎలాంటి సందేహాలు ఉన్న శిక్షణలో భాగంగా మాస్టర్ ట్రెయిన్ల ద్వారా సందేహాలను నివత్తి చేసుకోవాలని సూచిం చారు. పోలిగ్ విధులకు సంబంధించి జిల్లాలో 260 మంది సూక్ష్మ పరిశీలకులు అవసరం ఉంటుందని, రిజర్వుడ్‌గా అద నంగా 30 మంది మైక్రో అబ్జర్వర్ల నియా మకానికి చర్యలు చేపట్టాలని లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబుకు కలెక్టర్ సూచిం చారు. ఇప్పటికే జిల్లాకు ఎన్నికల ప్రక్రియ ను పరిశీలించేందుకు వ్యయ, సాధరణ, పోలీస్ పరిశీలకులు పర్యవేక్షిస్తు న్నారని కలెక్టర్ తెలిపారు. డీపీఓ తరుణ్‌కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చక్రపాణి, లీడ్ బ్యాంకు మేనేజర్ రాంబాబు, మాస్టర్ ట్రైనర్లు వీరకాంతం, రామ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

- రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో భారీగా నామినేషన్లు
- ప్రధాన పార్టీలతోపాటు స్వతంత్ర, రెబల్ అభ్యర్థులు పోటీ
- చివరి రోజు పోటీపోటీ దాఖలు
- 13న నామినేషన్ల పరిశీలన
- 15వ తేదీ వరకు విత్ డ్రాకు అవకాశం
- నామినేషన్లు ముగియడంతో జోరందుకోనున్న ప్రచారం



వార్తలు లోపలి పేజీల్లో...

మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం



- పట్లోళ్ల, తీగల బలగంతో బీఆర్ఎస్‌కు తిరుగులేదు
- బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకు సమన్యాయం
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు
- భారీగా తరలివచ్చిన ప్రజలు

నవతెలంగాణ-మహేశ్వరం

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వమే తిరిగి అధికారంలోకి రానుందని, పట్లోళ్ల, తీగల బలగంతో మహేశ్వరంలో బీఆర్ఎస్‌కు తిరుగులేదని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబి తాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహే శ్వరం బీఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మహేశ్వ రం నియోజక వర్గం కేంద్రంలో యువకు లు, నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మంత్రికి బారీ క్రేన్ సహాయంతో భారీ గజమాలతో సత్కరించారు. అనం తరం జరిగిన భారీ బహిరంగ సభలో మా జీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డితో కలిసి మంత్రి మాట్లాడారు. నియోజక వర్గంలోని ప్రజలు సీఎం కేసీఆర్‌కు అండగా ఉండి మరో సారి బీఆర్ఎస్‌ను గెలిపించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాతనే నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. రాబోయే ఎన్నికలలో అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. మహేశ్వరంలో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, ప్రజాసేవకులకు జరుగుతున్న ఓట్ల యుద్ధంలో నియోజ కవర్గం ప్రజలే న్యాయ నిర్ణేతలని ఆమె చెప్పారు. బీఆర్ఎస్ బలగంతో సీఎం కేసీఆర్‌కు మనమంతా అండగా ఉండాలని అన్నారు. కరెంటు కష్టాలతో కర్నాటక రైతు లు సబ్‌స్టేషన్లలో

మిగతా 2లో...

మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం

(మొదటి పేజీ తరువాయి)

మొసళ్లను ఉంచారని ఆమె అన్నారు. అక్కడి తరహా పాలన తెలంగాణలో అవసరమా అని ధ్వజ మెత్తారు. కష్టాల కాంగ్రెస్ మాటలను ప్రజలు నమ్మవద్దని సూచించారు. పేదల కష్ట సుఖాలను గమనించిన సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబా రక్, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పించన్లను అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నా రు. తెలంగాణ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చి న వెంటనే రాష్ట్రంలో ఉన్న గ్యాస్ వినియోగదారులం దరికీ రూ. 4 వందలకే గ్యాస్ అందజేస్తామన్నారు. ప్రతి మహిళకూ నెలకు రూ.3వేలు ఇస్తామన్నారు.



తెలంగాణలో సాగు చేస్తున్న రైతాంగానికి రూ.16 వేలను ఇస్తామని అన్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించారు. తనను మళ్లీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ తీగల అనిత హరినాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్ గుప్త, రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ ఆయాచితం శ్రీధర్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయ కులు కార్తీక్‌రెడ్డి, కౌశిక్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా ఆంధ్యానా యక్, మీర్‌పేట మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, నియోజకవర్గ ప్రధాన కార్యద ర్శులు బేర బాలకిషన్, అరవింద్ శర్మ, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలక మర్రి నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మ న్ సురసాని సురేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, సహకార బ్యాంక్ చైర్మన్ మంచె పాం డుయాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి నాయకులు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, కూన యాదయ్య, గుండెమోని అంజయ్య ముదిరాజ్, మద్ది కర్ణాకర్‌రెడ్డి, మినాజ్ఞుద్దీన్, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆదిల్ అలీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







ముగిసిన నామినేషన్ల పర్వం

- చివరి రోజు 16, మొత్తం 41 నామినేషన్లు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి చివరి రోజు 16 నామినేషన్లు వేశారు. ఇప్పటి వరకు మొత్తం 41 మంది పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జాతీయ, ప్రాంతీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్‌లు వేశారు. ఈ నెల 15వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంది. ఎంత మంది బరిలో ఉంటారో, ఎంత మంది తప్పుకుంటారో చూడాలి.

కాంగ్రెస్‌లోకి సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు సురేష్



నవతెలంగాణ-వికారాబాద్ కలెక్టరేట్

మోమిన్‌పెట్ మండలం సర్పంచుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు కొనింటి సురేష్, మరో వంద మంది కాంగ్రెస్‌లో చేశారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ ఇంటివద్ద ఆయనను కలిసి పార్టీలో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరోత్తంరెడ్డి, కొండల్ రెడ్డిల ఆదేశాల మేరకు గ్రామం నుంచి వంద మంది పార్టీలో చేరినట్టు తెలిపారు. పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో అశోక్, రవి, మల్లేశం, సామేల్, యాదయ్య, రాజు, ప్రవీణ్ పటేల్, ఇబ్రహీం, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌ను అధిక మెజార్టీతో గెలిపిద్దాం

- మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నవతెలంగాణ-మియాపూర్

శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆర్‌బీఆర్ టవర్స్, ఎస్ఆర్ ఎస్టేట్స్, వీడియో కాలనీ, ఎఫ్‌సీఐ కాలనీ, అమన్ కాలనీ, చిరంజీవి కాలనీలలో బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఆరెకపూడి గాంధీని మరోసారి గెలిపించాలన్నారు. తన విజయం నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థిగా రవికుమార్ యాదవ్ నామినేషన్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రవికుమార్ యాదవ్ శు క్రవారం నామినేషన్ వేశారు. తన తండ్రి మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్, చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, శేరిలింగంపల్లి కన్వీనర్ రాఘవేందర్ రావులతో కలిసి తన నామినేషన్ పత్రాలను ఎన్నికల నిర్వహణ అధికారికి అందజేశారు. అంతకు ముందు మసీద్ బండలోని పార్టీ కార్యాలయం నుంచి ఆర్‌ఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

లక్ష మెజార్టీతో రాజేంద్రనగర్‌లో విజయం ఖాయం

- ప్రజల మనిషి ప్రకాష్ గౌడ్
- చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి
- భారీ ర్యాలీతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నామినేషన్



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజల మని షని, నాలుగో సారి ఆయన లక్ష మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన ఘనత ఒక్క ప్రకా ష్‌గౌడ్‌కే దక్కుతుందన్నారు. అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ఇప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు ప్రకాష్‌గౌడ్ అన్నారు. పార్టీలకు అతీతంగా అందరూ అభిమానించే నాయకుడు ప్రకాష్ గౌడ్ కాబట్టే వరస విజయాలు సాధిస్తూ నాలుగోసారి కూడా విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటున్నాడని అ న్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాజేంద్రన గర్ నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుం దని అన్నారు. నియోజకవర్గంలో అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్‌రోడ్, మెట్రో రైల్ వలన నియోజకవర్గ రూపురేఖలే మారి పోతున్నాయని ఆయన అన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా ఇంత పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజేంద్రనగర్ నియోజ కవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు తనకు అండగా ఉంటూ తన గెలుపులో కీలక పాత్ర పోషిస్తున్న నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. ఈసారి గెలుపొందిన తర్వాత నియోజకవర్గం లో పెండింగ్‌లో ఉన్న కొన్ని పనులను వెంటనే పూర్తి చేస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ఈసారి లక్ష మెజార్టీతో గెలుపొందుతానని అన్నారు. ఎన్నికల సమయంలో కనిపించే బీజేపీ, కాంగ్రెస్ నాయకులను ఎవరు నమ్మరని అన్నారు.

భారీ ర్యాలీ :

ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించా రు. కళాకారుల నృత్యాలు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబిం బించే విధంగా బోనాలు, మహిళలు బతుకమ్మలతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ నామినేషన్ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహిం చారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్, నార్సింగ్, గండిపేట్, మణికొండ ప్రాంతాల్లో నుంచి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఐదు డివిజన్ల నుంచి వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్‌గౌడ్, గణేష్ గుప్తా, వెం కటేష్, చంద్రారెడ్డి, దేవదాస్‌గౌడ్, రామేశ్వరం నరసిం హ, సామ ఇంద్రపాల్‌రెడ్డి, సోమ శ్రీనివాస్‌గుప్తా, తోకల సుధాకర్‌రెడ్డి, రాముగౌడ్, సురేష్ రెడ్డి, శ్రీరామ్‌రెడ్డి, ధర్మారెడ్డి, మహేష్, పడమటి శ్రీధర్‌రెడ్డి, జీవన్‌దాస్, తదితరులు పాల్గొన్నారు.





గులాబీ జెండా ఎగురవేస్తాం

- బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లిలో భారీ మెజారిటీతో గెలిచి మరోసారి గులాబీ జెండా ఎగురవేస్తామని బీఆర్ ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శంకర్‌నగర్‌లో గల శ్రీ సిద్ధి వినాయక దేవాలయంలో కార్పొరే టర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మిరియాల రాఘవరావుతో కలిసి ఆయన పూజలు చేవారు. అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో పేదలకు ఎంతో మేలు చేస్తాదన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అ న్నారు. తనను మరోసారి గెలిపించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

'మూడోసారి ఎమ్మెల్యేగా గాంధీని గెలిపిస్తాం'

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

రాబోయే ఎన్నికల్లో శేరిలింగంపల్లి నుంచి ముచ్చటగా మూడోసారి ఆరెకపూడి గాంధీని గెలిపిస్తామని కార్పొరేటర్ రాగం నాగేందర్‌యా దవ్ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్‌లో ఆరెకపూడి గాంధీ సతీమణి ఆరెకపూడి శ్యామల దేవి, కు మారుడు పృథ్వీ, కోడలు భార్గవి, కుమార్తె ప్రణీత గాంధీతో కలిసి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మహి ళ పక్షపాతి అని, మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.



దోపిడీ, దౌర్జన్యాల రాజ్యం నుంచి విముక్తి ..!

- చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్
- కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులతో భారీ ప్రదర్శన, ర్యాలీ
- కాంగ్రెస్‌కు మద్దతు తెలిపిన సీపీఐ
- కిలోమీటర్ల మేర ఎక్కడ చూసినా జనమే ..





నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల నియోజకవర్గంలో దోపిడీ దౌర్జన్యాల సర్కార్ నుంచి కాంగ్రెస్ పార్టీ త్వరలోనే ప్రజలకు విముక్తి కలిగిస్తుందని, బీఆర్ఎస్ ఆటలు ఇక సాగబోమని చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్ అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణం కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పామేన భీంభరత్ నామినేషన్ సందర్భంగా పార్టీ శ్రేణులు అభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలోని మండలాల నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు కదిలాయి. సీపీఐ నాయకులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపారు. నామినేషన్ కోసం కాంగ్రెస్ శ్రేణులు వేలాదిమంది తరలిరావడంతో పట్టణంలో కాంగ్రెస్ హవా కనిపించింది. కనివిని ఎరుగని విధంగా మునుపేన్నడూ కనిపించని రీతిలో పామేన భీంభరత్ నామినేషన్ కోసం గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇది కనివిని ఎరుగని రికార్డ్ అని అభినందించారు. షాబాద్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ర్యాలీ చేవెళ్ల ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసాగింది. నామినేషన్ ప్రక్రియ అనంతరం మీడియా పాయింట్ వద్ద చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పామేన భీంభరత్ మాట్లాడారు. కనివిని ఎరగని విధంగా కాంగ్రెస్‌కు చేవెళ్ల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చి గత పదేండ్లుగా బాధలు అనుభవిస్తున్నారని, కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని వారి ఆశలు నెరవేరేలా కాంగ్రెస్ చేవెళ్ల అసెంబ్లీలో విజయ ఢంకా మోగిస్తుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో పాలకుల దోపిడీ దౌర్జన్యాల నుంచి విముక్తి కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో నిరుపేదలు మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూత అందించేందుకు అధినేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలతో బీఆర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు అన్ని వర్గాలకు లబ్ది చేకూరుస్తాయని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకే వర్తింపజేశారని విమర్శించారు. రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలనను అంత మొందించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. నూటికి నూరు శాతం రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈరోజు హాజరైన వేలాది మంది ఆశీస్సులతో చేవెళ్లలో తాను గెలవబోతున్నానని పామేనా భీంభరత్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, సమన్వయ కమిటీ చైర్మన్ చింపుల సత్యనారాయరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు దేవర వెంకట్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ అగిరెడ్డి , కాంగ్రెస్ చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ భారీ ఎత్తున స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్

నవతెలంగాణ-మంచాల

మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో టీఎస్‌యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించినట్టు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అద్యక్షులు గోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోషాధికారి డాక్టర్ జగన్నాద్, ఆ సంఘం మండలాధ్యక్షులు ఎండీ. అజ్మత ఖాన్, మండల ప్రధాన కార్యదర్శి బాలు నాయక్, ఉపాధ్యక్షులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి హస్తం గూటికి



నవతెలంగాణ-మొయినాబాద్

నిరుపేదలకు అండగా ఉంటే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్ అని కాంగ్రెస్ కుత్‌బుద్దిన్ గ్రామాధ్యక్షులు ఎండి. మెరాజుద్దీన్ అన్నారు. శుక్రవారం కుత్ బుద్దిన్ గూడ గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో హస్తం గూటికి చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే అభ్యర్థి భీంభరత్ కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీ లోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటేసి, మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు రాంచందర్, రాములు, భాస్కర్, శ్రీకాంత్, చంటి, హరీష్, మసూద్, అల్తాఫ్, జంగయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి నామినేషన్

గ్రామాల నుంచి బైక్ ర్యాలీలతో భారీగా తరలి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు



నవతెలంగాణ-కందుకూరు

బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నామినేషన్ కార్యక్రమానికి కందుకూరు మండలం నుంచి శుక్రవారం కార్యకర్తలు నాయకులు అభి మానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అన్ని గ్రామాల నుంచి బైకు ర్యాలీలు నిర్వహించారు. అన్ని గ్రామాల నుంచి కందుకూరు చౌరస్తా వరకూ బైకు లతో ర్యాలీగా కందుకూరు మండల కేంద్రంలో చేరుకుని, అక్కడి నుంచి మహేశ్వరం తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు నాయకులు, అభిమానులు బైకులకు బీఆర్ఎస్ జెండాలు కట్టుకొని ప్రదర్శనతో వెళ్లారు. సబితమ్మ గెలవాలని, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం లోనికి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెటింగ్ చైర్మన్ సురసాని సురేందర్ రెడ్డి, మన్నే జయేం దర్, లక్ష్మి నరసింహారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేదునూరు నుంచి 400 బైకులు

కందుకూరు మండల నేదునూరు గ్రామం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీగా తరలివెళ్లారు.

ఇబ్రహీంపట్నంలో మల్‌రెడ్డి రౌడీ రాజకీయం సాగనివ్వం

- ఇబ్రహీంపట్నం మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అడ్డా..
- మల్‌రెడ్డి రంగారెడ్డికి మరోసారి భంగ పాటు తప్పదు
- ఇపట్నంలో మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయం
- బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య



నవతెలంగాణ-మంచాల

ఇబ్రహీంపట్నం ప్రజల ఆశీర్వాదం మంచిరెడ్డి కిషన్ రెడ్డికే ఉందనీ, నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చీరాల రమేశ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోనీ రెడ్డి పంక్షన్ హాల్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ ముఖ్య కార్యాకర్తల సమావేశంలో వారు మీడియాతో మాట్లాడుతూ గురువారం ఇబ్రహీంపట్నంలో నామినేషన్ వేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ గుండాలు, బీఆర్ఎస్ కార్యకర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. 15 ఏండ్ల కాలం నుంచి ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో మల్‌రెడ్డి రంగారెడ్డి ఘర్షణ వాతావరణం సృష్టిస్తున్న విషయం ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఐదేండ్లకు ఒక్కసారి వచ్చే ఈ ఎన్నికల సందర్భంగా వచ్చి, ప్రజలను ఓటు అడిగే అర్హత లేదన్నారు. ఏ ఎన్నికలప్పుడూ ఏయే గుర్తుతో ప్రజల ముందుకు వస్తాడో ఆయనకు తెలియదని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. పదేండ్లుగా సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధి చేసిన తమకే ప్రజలను ఓటు అడిగే అర్హత ఉందన్నారు. గులాబీ జెండా గెలుపును ఎవ్వరూ ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ ఖాయమనీ, ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఇబ్రహీంపట్నంలో నాల్గొవసారి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాటొత్ నర్మదాలచ్చిరాం, పీఏసీఎస్ చైర్మెన్ బుస్సు పుల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాట్రోత బహదూర్, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ బోద్రమోనీ యాదయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ మొద్దు సికిందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మంకు ఇందిరా, మాజీ వైస్ ఎంపీపీ నర్సింగ్ వెంకటేష్ గౌడ్, నాయకులు చింతక్రింది చక్రపాణి, కె. రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ జానీ పాషా, యువజన విభాగం మండలాధ్యక్షులు వనపర్తి బద్రీనాథ్ గుప్తా, సర్పంచ్ పి.అండాలు వెంకటేష్, ఎంపీటీసీ సుకన్య శేఖర్‌రెడ్డి తదితరులున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM XI ADDL. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT : RAJENDRANAGAR
O.S.No. 485 OF 2023

BETWEEN:-
1.Bandari Ashwini W/o. Late Bandari Ganesh aged about 26 years, Occ: House wife,
2.Bandari Varshika D/o.Late Bandari Ganesh, aged about 6 years, Occ: Student,
3.Bandari Vaishali D/o. Late Bandari Ganesh, aged about 4 years, Occ: Student,
The Plaintiff Nos. 2 and 3 are minors Rep., by their Natural Mother Bandari Ashwini W/o. Late Bandari Ganesh aged about 26 years, Occ: House wife, all are R/o H.No.3-91, Pedda Golkonda Village, Shamshabad Mandal, Ranga Reddy District.
.....Plaintiffs
AND
1.The Tahsildar, Shamshabad Mandal, Ranga Reddy District.
2. All Concerned.
.....Defendants

NOTICE

To
ALL CONCERNED

Take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the legal heirs of late Bandari Ganesh who died on 13.11.2022 leaving behind the plaintiffs as his legal heirs and the suit stands posted to 28.11.2023. If any person or persons having any objections or claims, he/they may appear before the above Court on **28.11.2023** at about 10.30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

(BY ORDER OF THE COURT)
Sd/-
M.Laxma Reddy
409, 4th Floor, L.P.T.Market, L.B.Nagar, Hyderabad.
Counsel for the Plaintiffs

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. METROPOLITAN MAGISTRATE :: R. R. DISTRICT. AT:: HAYATHNAGAR
O.S. NO. 841 OF 2023

Between:-
To,
1. Smt. Miyapuram Suneetha, W/o. Late. Miyapuram Aswhin Aged about 42 years, Occ: Employee,
2. Miyapurm Shanmukha Pranav, S/o. Late. Miyapuram Aswhin Aged about 12 years, Occ: Student.
3. Miyapuram Shanmukha pragnya, D/o. Late. Miyapuram Aswhin Aged about 12 years, Occ: Student.
(The plaintiff Nos. 2 & 3 are represented by their natural guardian / mother i.e., Plaintiff No.1, Smt. M. Suneetha)
Plaintiffs 1 to 3 are R/o. H. No. 43-4-63/13/B/3, Plot No.25, Street No.2, Arvindnagar, Ramanthapur, Hyderabad-13.
.....Plaintiffs
And
(1) The Tahsiladar, Abdullapurmet Mandal, Ranga Reddy District.
(2) ALL CONCERNED
.....Defendants

To
All Concerned

Whomsoever it may concern, Please take notice that the Plaintiffs herein filed a Suit in O.S. No. 841 OF 2023, to declare the plaintiffs are legal heirs of deceased Miyapuram Aswhin in respect the schedule property. This Suit is filed against the ALL CONCERNED before the above said Hon'ble Court. The above said case stands posted to **01-12-2023** for appearance of any concerned / interested person. Hence, make it convenient to be present on the said date by 10.30 A.M. before the above said court. Otherwise the matter will be decided on merits in your absence.

SCHEDULE OF PROPERTY

All that the Part and Parcel of the land Bearing Plot No. 168, 169, 180 and 181, in Survey No. 400 A and B, admeasuring 533.33 Sq. yds., or 445.92 Sq. mts., Situated at Taramathipet Village, the then Hayathnagar Mandal, Present Abdulla-purmet Mandal, Ranga Reddy District, Under Taramathipet Grampanehayath, Regn. Sub-Dist: Amberpet, Telangana State and bounded by: **North** : 30' Wide Road **South** : Plot No. 170 & 182 **East** : 25' Wide Road **West** : 30' Wide Road.

(BY ORDER OF THE COURT)
P. SRINIVASA RAO
Advocate
Flat No. A-14, Ground Floor, Srinivasa Heights Apts, Uppal, Hyderabad-39.
Cell: 9346666438

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
రంగారెడ్డి
శనివారం | నవంబర్ 11 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌కు తరలిన శంకర్‌పల్లి నాయకులు



నవతెలంగాణ-శంకర్‌పల్లి

కాంగ్రెస్ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి పామేన బీంభరత్ శుక్రవారం చేవెళ్లలో నామినేషన్ కార్యక్రమానికి శంకర్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. లక్ష్మారెడ్డి గూడెం, అంతప్ప గూడ, పల్లె శంకర్‌పల్లి, పతేపురం, సింగాపురం, మోకిలా, మోకిలా తండా, గాజులగూడ, టంగుటూరు, పొద్దుటూరు, మిజ్జగూడ, జన్వాడ, కొండకల్, శేరిగూడా ,సంకేపల్లి, గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

మహేశ్వరంలో హెూరాహెూరీ పోరు

- ముగ్గురు అభ్యర్థులు భారీ ర్యాలీలతో నామినేషన్ దాఖలు
- అసమతి నేతలను బుజ్జగిస్తూ, భరోసాలతో ముందుకు సాగుతున్న వైనం..
- జోరుగా కొనసాగుతున్న ప్రచారాలు







నవతెలంగాణ-కందుకూరు

మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య నువ్వా, నేనా అనే రీతిలో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిగా సబితా ఇంద్రారెడ్డి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములుయాదవ్ హెూరాహెూరీగా నామినేషన్ దాఖలు చేశారు. అన్ని గ్రామాల్లో బలమైన క్యాడర్ ఉందని ఎవరికి వారే ధీమలో ఉన్నారు. అన్ని పార్టీలలో అసమతి నేతలను బుజ్జగిస్తూ భరోసాలిస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రస్తుతం విద్యా శాఖ మంత్రిగా సబితా ఇంద్రారెడ్డి మహేశ్వరం నియోజక వర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆమె శుక్రవారం మహేశ్వరం మండల ఎన్నికల కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయడానికి నామినేషన్ దాఖలు చేశారు. గతంలో మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా నిలిచిన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ప్రస్తుతం మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నారు. అయితే ఈ నియోజకవర్గంలో పారిజాత నరసింహారెడ్డి తమకే మహేశ్వరం టికెట్ వస్తుందని ఆశించి బంగపడ్డ రు.గత మూడు, నాలుగు నెలల పాటు కాంగ్రెస్ తరపున ఎమ్మెల్యేగా తాను పోటీ చేస్తున్నట్లు చిగురింత పారిజాత గడపగడపకు ప్రజలకు తెలియజేశారు. నాలుగు మండలాలలో కాంగ్రెస్ తరపున తమకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ప్రజలలో నమ్మకం వ్యక్తం చేస్తూ, ముందుకు సాగుతున్న తరుణంలో అన్యూన్య రీతిలో ఢిల్లీ అధిష్టానం చిగురింత పారిజాత నరసింహారెడ్డికి టికెట్ రావడంలేదని, అధిష్టానం చెప్పడంతో ఆమె ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మహేశ్వరంలో కాంగ్రెస్ తరపున పోటీ చేయడానికి బీఫామ్ ఇస్తున్నట్టు తెలియడంతో ఊహాగానాలకు కళ్లెం పడినట్టు అయింది. అధిష్టానం సూచన మేరకు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి గెలుపు కోసం కృషి చేస్తామని ప్రస్తుతం కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, చిగురింత పారిజాత నరసింహారెడ్డి కాంగ్రెస్ గెలవాలని ఉమ్మడిగా ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గతంలో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గనుల భూగర్భ శాఖామంత్రిగా పనిచేశారు. దేశంలోనే మొట్టమొదటి మహిళా హెూమ్ మినిస్టర్‌గా బాధ్యతలు వహించారు. 2018 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకుని విద్యాశాఖలో నూతన ఒరవడి తీసుకువచ్చారు. వేలాది కోట్లతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అందెల శ్రీరాములు యాదవ్ 2018 సంవత్సరం అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జిగా పోటీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ పార్టీకి కార్యకర్తలలో, నాయకులలో మంచి పట్టు సాధించారు. గ్రామీణ స్థాయిలో కూడా బలమైన క్యాడర్ తయారు చేసుకుని బీజేపి అంటే ఏమిటి అనేది చూపించారు. ఈ పోటీలో ఆయన మూడో స్థానంలో నిలిచారు. ప్రస్తుతం 2023 అసెంబ్లీ ఎన్నికలలో మహేశ్వరం నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. నామినేషన్ వేసే సమయంలో బండి సంజయ్‌తో ర్యాలీ తీయించి అనంతరం మహేశ్వరం ఎన్నికల కార్యాలయంలో ఈనెల 9న గురువారం నామినేషన్ వేశారు. ప్రస్తుతం ముగ్గురి మధ్య హెూరాహెూరీ ప్రచారం కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని హామీనిస్తున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సబితమ్మ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ఉచిత కరెంటు 24 గంటలు, రైతు బీమా, రైతుబంధు, పింఛన్ స్కీం, ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు, మిషన్ కాకతీయ పథకం, కల్యాణలక్ష్మి పథకం, సీఎం కేసీఆర్ కిట్టు, ఆడపిల్ల పుడితే రూ.13 వేలు, మగ పిల్లవాడు పుడితే 12వేలు, పింఛన్లు పెంపుదల , అసైన్డ్ భూముల క్రమబద్ధీకరణ, కందుకూరు నుంచి దాసర్లపల్లి వరకు మెట్రో రైలు, కందుకూరు మండలంలో 450 పడకల ప్రభుత్వాస్పత్రి, మెడికల్ కళాశాల, మంజూరు, లా కళాశాల కొనసాగింపు, ఫార్మాసిటీ ఓపెనింగ్ చేస్తామని ప్రచారం నిర్వహిస్తున్నారు. వేలాది కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగించామని, మరిన్ని అభివృద్ధి పనులు కొనసాగించడం కోసం మరోసారి తమకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాముల యాదవ్ కేంద్ర పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోనికి వస్తే బీసీ కులానికి చెందిన వారిని సీఎం చేస్తామని ప్రచారం నిర్వహిస్తున్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పేదవాళ్ల బ్యాంకు ఖాతాలో రైతులకు డబ్బులు జమ చేస్తున్నారని తమకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలనీ ప్రచారం నిర్వహిస్తున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ప్రచారం నిర్వహిస్తున్నారు. చూడాలా మరి పోటీ ఎలాగా ఉంటుందో వేచి చూడాల్సిందే..

సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య నామినేషన్ కార్యక్రమానికి తరలిన యాచారం నాయకులు



నవతెలంగాణ-యాచారం

సీపీఐ(ఎం)ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్య నామినేషన్ కార్యక్రమంలో శుక్రవారం సీపీఐ(ఎం) యాచారం మండల నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ ర్యాలీతో ఇబ్రహీంపట్నం ఎరుపెక్కింది. కాదము తొక్కుతూ... పదం పాడుతూ కామ్రేడ్లు డీజేలతో జోరుగా ర్యాలీ నిర్వహించారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పగడాల యాదయ్యకు ఊరూరా సీపీఐ(ఎం) శ్రేణులు కదిలి మద్దతు తెలిపింది. పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సవాన్ని నింపే విధంగా ఎర్రజెండా ర్యాలీ కొనసాగింది. సీపీఐ(ఎం) ఎక్కడుంది.. అన్న వాళ్లకు ఇబ్రహీంపట్నంలో ర్యాలీ చెంపపెట్టుగా నిలిచింది.

ఓటమి భయంతోనే కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ దాడులు

- మల్‌రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరు : కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి
- మంచిరెడ్డి ఓడిపోవడం, మల్ రెడ్డి అసెంబ్లీకి పోవడం ఖాయం : కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ మండలాధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి,

నవతెలంగాణ-మంచాల

ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు చేశారనీ, ఎన్ని కుట్రలు పన్నినా ఇబ్రహీంపట్నంలో ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరని కాంగ్రెస్ మండల అధ్యక్షులు వింజమూరి రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శర్పింజి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ మంచాల మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డికి ప్రజల్లో ఉన్న స్పందనను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తన అనుచరులతో కాంగ్రెస్ నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని అన్నారు.

కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఓడిపోవడం, మల్ రెడ్డి రంగారెడ్డి గెలిచి అసెంబ్లీకి పోవడం ఖాయం అని అన్నారు. 15 ఏండ్లుగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉండి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అభివృద్ధికి ఆటంకంగా మారారనీ, ప్రభుత్వ నిధులు తేవడంలో పూర్తిగా విఫలమైయ్యారని దుయ్యబట్టారు.ఈ నియోజకవర్గంలో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదనీ, గాడి వంపు వాగు నిర్మాణ పనులు ప్రారంభించలేదని విమర్శించారు. రంగాపూర్ నక్షత్రాల సమీపంలో విశ్వవిద్యాలయం ఏమైందని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్ ఇద్దరూ హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వీస్తున్న కాంగ్రెస్ గాలిలో బీఆర్ఎస్ కొట్టుకపోవడం ఖాయమన్నారు. నామినేషన్ సందర్భంగా దాడులకు పాల్పడిన ప్రతి ఒక్కరినీ అరెస్టు చేసి, చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.హనుమంతు రెడ్డి,చీమల జంగయ్య, గుండె మోనీ జయమ్మ మల్లేష్, ఎడమ నరేందర్ రెడ్డి,గుండె మోనీ మల్లేష్, ముని కుంట్ల సంతోష్ కుమార్ గౌడ్, కాస గణేష్, పాశం వెంకటేష్‌గౌడ్, పల్లాటి జంగయ్య, యశమోని శేఖర్‌యాదవ్, కంద కట్ల జైపాల్ రెడ్డి, పల్లాటి రవీందర్, గోరె వీరేశ్ గౌడ్, పల్లాటి భాస్కర్ తదితరులు అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వికారాబాద్
శనివారం | నవంబర్ 11 2023 | www.navatelangana.com

'బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ-కోట్‌పల్లి
బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ గొడ్డలి మల్లయ్య అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వికారాబాద్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపుకోసం ఇంటికి వెళ్లి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.

పేదలను ఆదుకునేది బీఆర్ఎస్సే

● ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డి



నవతెలంగాణ-తాండూరు
పేదలన ఆదుకునేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తాండూరు ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణ కేంద్రంలోని చల్లా గార్డెన్‌లో తాండూరు మహీంద్రా (మేదరి) సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. సల్లగార్డెన్‌లో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎమ్మెల్యే గెలిచి ఇచ్చిన హామీల ప్రకారం తాండూరు రూపురేఖలు మార్చి చూపించానని వెల్లడించారు. ఈ ఎన్నికల్లో సంఘం సభ్యుల పూర్తిమద్దతు ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలూ అభివృద్ధి



● ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి



నవతెలంగాణ-పరిగి
బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి అని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని యాబాజిగూడ, తొండపల్లి, చిట్యాల్, సయ్యద్‌పల్లి, రాపోల్, రావులపల్లి, మిట్టకోడూర్, లక్నాపూర్, గోవిందాపూర్, చిగురాల్‌పల్లి, సయ్యద్‌మల్కాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజలకు అండగా నిలిచారని ప్రతి గ్రామంలోనూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. నేడు గ్రామాల రూపురేఖలు మారిపోయాయని గుర్తుచేశారు. మరోసారి ఆదరించి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు.

అభివృద్ధికే పట్టం కట్టాలి



● సబితా ఆనంద్

నవతెలంగాణ-ధారూరు
అభివృద్ధికే పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ సతీమణి సబితా ఆనంద్ అన్నారు. మండలం పరిధిలోని స్టేషన్ ధారూర్, డీకే తండాల్లో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి, పంట పొలాల్లో తిరుగుతూ రైతులతో మాట్లాడారు. అభివృద్ధి చేసిన పార్టీకి పట్టం కట్టాలని బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామాల ముఖ్య పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-కోట్‌పల్లి
మండల పరిధిలోని కంకణాలపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్‌రెడ్డి, మోనాచారితో పాటు మరి కొందరు కాంగ్రెస్‌లో చేరారు. మాజీ మంత్రి వికారాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్‌లోని ఆయన నివాసంలో వీరికి కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీ కోసం పని చేసి వికారాబాద్ నియోజకవర్గంలో గెలుపు కోసం కృషి చేస్తామని పార్టీలో చేరిన వారు తెలిపారు. మండలాధ్యక్షుడు నర్సింగ్ నాయక్, ఎస్టీసెల్ మండలాధ్యక్షుడు వినోద్ నాయక్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ గోపాల్‌నాయక్, చంద్రశేఖర్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్‌నాయక్, రాములునాయక్, నరేందర్‌రెడ్డి, ప్రకాష్ నాయక్, బీమయ్య, తదితరులున్నారు.

పీసీఎం తండాలో బీఆర్ఎస్ ఇంటింటికీ ప్రచారం

నవతెలంగాణ-ధారూరు
వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ గెలుపునకు పీసీఎం తండాలో ఇంటింటి ప్రచారంలో సర్పంచ్ సునీత శంకర్ నాయక్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.



తాండూరులో కాంగ్రెస్ ర్యాలీ



● ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు
తాండూర్ పట్టణ కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని పురవీధులలో ర్యాలీ నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ వైపు ప్రజలందరూ చూస్తున్నారని కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి 150 మంది మహిళలు



నవతెలంగాణ-మర్పల్లి
మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 150 మంది మహిళలు బీఆర్ఎస్ నాయకురాలు అన్నపూర్ణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ ప్రభాకర్ గుప్త మర్పల్లి, పట్టణాధ్యక్షుడు గఫార్, డైరెక్టర్‌గౌస్, కోఆప్షన్ సభ్యుడు సోహెల్, హుస్సేన్ తదితరులున్నారు.

కాంగ్రెస్ నియోజకవర్గ అబ్జర్వర్‌గా ఆసిఫ్‌ఖాన్ నియామకం



నవతెలంగాణ-కొడంగల్
కొడంగల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు అసిఫ్ ఖాన్ నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమించారు. పార్టీలో కష్టపడి చేసే కార్యకర్తలు, నాయకులకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏ.తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నివాసంలో నియామకపత్రం అందించి సన్మానించారు. పార్టీ తనను గుర్తించి పదవిని ఇవ్వడంతో న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి, ఏఐసీసీ తెలంగాణ వైస్ చైర్మన్ ఫర్హాన్ అజీమ్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు నందారం ప్రశాంత్, రఘువర్ధన్ రెడ్డి, అవుటి శేఖర్, టీపీసీసీ ప్రతినిధి ఎండీ. యూసుఫ్, పట్టణ అధ్యక్షుడు నయీమ్. మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణం రాజు, కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కామారెడ్డిలో రేవంత్ రెడ్డి నామినేషన్‌కు తరలిన కార్యకర్తలు



నవతెలంగాణ-కొడంగల్

ఎన్నికల నామినేషన్ చివరి ఘటం కావడంతో కామారెడ్డిలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నామినేషన్ దాఖలుకు కొడంగల్ మండలం చిన్న నందిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అబ్బులప్ప ఆధ్వర్యంలో కొడంగల్ చిన్న నందిగామ గ్రామం నుండి కార్యకర్తలు తరలివెళ్లారు. అబ్బులప్ప మాట్లాడుతూ..కామారెడ్డిలో కేసీఆర్ పై రేవంత్ రెడ్డి గెలుపు ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలపై ప్రజలు విసుకు చెంది ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్తారన్నారు. కొడంగల్, కామారెడ్డి 2 స్థానాల్లో రేవం త్‌రెడ్డి విజయం సాధిస్తున్నారన్నారు. నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుని కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-తాండూరు

మున్సిపల్ కార్మికుని కుటుంబానికి తాండూర్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి రోహిత్ రెడ్డి ఆర్థిక సాయాన్ని అందజేశారు. శుక్రవారం తాండూరు మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికుడు మున్నప్ప హఠాన్మరణం చెందినందున ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆదేశాల మేరకు మున్నప్ప కుటుంబాన్ని కార్మిక విభాగం నాయకులు పరామర్శించి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు నరేందర్ గౌడ్ కార్మిక విభాగం అధ్యక్షుడు గోపాల్ రూ.5 వేలు తక్షణసాయంగా అందజేశారు. మునప్ప కొడుకుకు ఉద్యోగం పెట్టిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు. మున్సిపల్ కార్మికుడు నరేష్ బలరాం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ నామినేషన్‌కు తరలిన మండల నాయకులు



నవతెలంగాణ-ధారూరు

మండల బీఆర్ఎస్ నాయకులు రాజునాయక్, వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మెతుకు ఆనంద్ శుక్రవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు



మండలంలోని కల్కోడ గ్రామంలో మాజీ మంత్రి ప్రసాద్ కుమార్ గెలుపు కోసం శుక్రవారం ఇంటింటి ప్రచారం మాజీ సర్పంచ్ రాచన్న నాయకులు నిర్వహించారు. **నవతెలంగాణ-మర్పల్లి**

కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నాయకులు





- పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి
- పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తాం
- జిల్లా పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి

నవతెలంగాణ-తాండూరు

కాంగ్రెస్‌లో చేరిన వారి అందరికీ ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని జిల్లా పార్టీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. బషీరాబాద్ మండలం ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, జడ్పీటీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, కొరివిషెడ్ సర్పంచ్ శోభారాణి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్, తాండూర్ మండలం చెందిన ఎంపీపీ అనిత రవి గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ రవి గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు నర్సింహులు, రాఘవేందర్, హన్మంత్ రెడ్డి, నారాయణ, బిచ్చయ్య యాలాల మండలం పీఏసీఎస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, తాండూరు మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్, భీమ్ సింగ్, మాజీ కౌన్సిలర్ సోఫియా, బెల్కాం, అఫ్సన్‌తో పాటు పీఏసీఎస్ డైరెక్టర్స్, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, మాజీ వార్డ్ మెంబెర్స్ సుమారు 1000 మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పార్టీ ప్రతి ఒక్కరి సేవలను గుర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మురళీకృష్ణ గౌడ్, నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, అబ్దుల్ రావుఫ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేద్దాం బీఆర్ఎస్‌ను గెలిపిద్దాం



- పరిగి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి



నవతెలంగాణ-దోమ

కాంగ్రెస్ అంటేనే కష్టాలని, ఆ పార్టీని నమ్మితే మిగిలేది నష్టాలేనని బీఆర్ఎస్ పరిగి ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డి సతీమణి ప్రతిమా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్నికల ప్రచారం భాగంగా ఇంటింటికీ తిరిగి పార్టీ అభ్యర్థి మహేష్ రెడ్డికి అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఆమె మాట్లాడుతూ..కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేసిందని గుర్తుచేశారు. కారు గుర్తుపై ఓటు వేసి మహేష్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పరిగి గడ్డపై గులాబీ జెండా ఎగురవేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కె. రాజిరెడ్డి, మండలాధ్యక్షులు గోపాల్ గౌడ్, రైతు సమితి అధ్యక్షులు లక్ష్మయ్య కో అప్షన్ ఖాజాపాషా, వార్డ్‌సభ్యులు, నాయకులు, యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు కాదు..నిరూపించాలి..



- సర్పంచ్ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-కొడంగల్

నిధులు మంజూరుచేసినట్టు ఆరోపణలు చేయడం కాదు నిరూపణలు చేయాలని చిట్లపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. రూ.4 కోట్ల చిట్లపల్లి గ్రామానికి ఇచ్చానని ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో చిట్లపల్లి గ్రామంలో నాలుగు రూపాయలైనా ఇచ్చినట్లు ఉంటే నిరూపించు 'చిట్లపల్లి గ్రామంలో నగ్నంగా తిరుగుతా లేదా నువ్వు తిరగడానికి సిద్ధమా 'అని చిట్లపల్లి సర్పంచ్ వెంకట్ రెడ్డి సవాల్ విసిరారు. కొడంగల్‌లోని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్‌తో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చిన నిధులు కేంద్ర ప్రభుత్వ నిధులని రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. 'నిన్నటి వరకు పార్టీ కోసం పనిచేసిన నీ వ్యక్తిత్వం నచ్చకనే పార్టీ మారానని' అన్నారు. 'పెంటల భూములు కాబ్జాపై చేశానని ఆరోపించారు 'పేదలకు భూములు కోసం కొట్లాడిన చరిత్ర మా కుటుం బానికి ఉందని' అన్నారు. 'భూములు ఆకుపై చేసే అవసరం మాకు లేదని' అన్నారు. 'చిట్లపల్లి గ్రామానికి రూ.40 లక్షల నిధులు మంజూరు చేశానని అన్నావు వాటిని కక్కిస్తానని అంటున్నావు దాంట్లో నీకు కూడా వాట వచ్చింది దాన్ని నువ్వు ముందు కక్కలని' అన్నారు. 'రూ.25 లక్షలు తీసుకుని కాంగ్రెస్‌కు అమ్ముడపోయావని ఆరోపిస్తున్నావు మీ వదిన జడ్పీ చైర్ పర్సన్ ఎందుకు ఎన్నికల ప్రచారంలో పాల్గొనటం లేదు ఎంతకమ్ముడుపోయ్యారో చెప్పాలని' అన్నారు. 'చిట్లపల్లి గ్రామంలో దళిత బంధు రద్దు చేస్తానని చెబుతున్నావు ఎవరికి దళిత బంధు ఇచ్చావు? రద్దు చేయడానికి నాయకులకు దళితుల దగ్గర డబ్బులు తీసుకుని కమిషన్ తీసుకున్నది వాస్తవం కాదా' అన్నారు. గృహలక్ష్మి రూ.3 లక్షల పునాదుల ఖర్చులకు కూడా సరిపోవన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శివప్ప, తదితరులు పాల్గొన్నారు.

ఘనపూర్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మర్పల్లి

మండలంలోని ఘనపూర్ గ్రామంలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు.



కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్ ర్యాలీకి తరలిన హస్తం నేతలు



నవతెలంగాణ-తాండూరు రూరల్

కాంగ్రెస్ తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి నామినేషన్ ర్యాలీకి శుక్రవారం మండలంలోని అంతరం, అల్లాపూర్, కోటబాస్‌పల్లి, బెల్కాటూర్, మిట్టబాస్పల్లి, గుంతబాస్‌పల్లి, సిరిగిరిపేట, మల్కాపూర్, సంగం కాలన్, గోనూర్, వీరిశెట్టిపల్లి, చంద్రవంచ గౌతపూర్, చెంగోల్ పర్వతాపూర్, కరణ్‌కోట, జినుగుర్తి, కొత్తలాపూర్, ఖాజాపూర్, ఎల్మకన్నా, నారాయణపూర్, బిజ్వార్, మల్కాపూర్, ఐనెల్లి, తదితర గ్రామాల నుండి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తాండూర్‌లో నిర్వహించిన నామినేషన్ ర్యాలీలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల ప్రజాప్రతి నిధులు కాంగ్రెస్ కార్యకర్తలున్నారు.

కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించండి



- కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్

నవతెలంగాణ-షాద్‌నగర్

కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని, బీఆర్ఎస్‌తో ప్రజలు ఎన్నో అవస్థలు పడ్డారని షాద్‌నగర్ అసెంబ్లీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని విట్యాల గ్రామం నుంచి మాజీ సర్పంచ్ అంజయ్య, వార్డు సభ్యులు విష్ణు గౌడ్‌తో పాటుగా భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, వీర్లపల్లి శంకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే పరిస్థితిలో లేరని, ఇచ్చిన హామీలను అమలు చేయడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎండి పాషా, రంగంపల్లి నర్సింలు, రామచంద్రయ్య, శేఖర్, కష్టయ్య, లింగం, నర్సింలు, లింగం, తిరుపతయ్య, కుమార్, నర్సింలు, మాధవులు, జీ నర్సింలు, ఎం శ్రీశైలం ఉన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి వెంకట్ రాం రెడ్డి, మాజీ జడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ బుజ్జిబాబు నాయక్ పాల్గొన్నారు.

జైపాల్ యాదవ్‌తోనే అభివృద్ధి సాధ్యం





- జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి జైపాల్ యాదవ్‌తోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా పరిషత్ గ్రామీణాభివృద్ధి శాఖ స్టాండింగ్ కమిటీ సభ్యులు, కడ్తాల్ మండల జడ్పీటీసీ సభ్యులు జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. కడ్తాల్ మండలంలోని మైసిగండి గ్రామంలో సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి జడ్పీటీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పక్షాలు చెప్పే మాయ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మరోసారి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్‌ను గెలిపించి ముఖ్యమంత్రికి కానుకగా పంపాలని ఆయన ఓటర్లను వేడుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కంబాల పరమేష్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు జోగు వీరయ్య, మాజీ ఎంపీటీసీ సక్రి, నాయకులు గంప శ్రీనివాస్, హర్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

లిమ్స్ ఆస్పత్రిలో అరుదైన చికిత్స



- ఆరుట్లకు చెందిన కాలే యాదయ్యకు వైద్యం
- మెడ భాగంలో ఎముక ఫ్రాక్చర్
- ఉన్నత వైద్యంలో నయం చేసిన వైద్యులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు అరుదైన వైద్యం అందించారు. గడ్డిమోపు మోస్తుండగా విరిగిన మెడ భాగంలోని ఎముకను సరి చేశారు. ఉన్నత వైద్యంలో నాయం చేశారు. మళ్లీ సాధారణ స్థితికి వచ్చారు. ఈ విషయాన్ని శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆస్పత్రి వైద్యులు వివరాలు వెల్లడించారు. మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామానికి చెందిన కాలే యాదయ్య (55) తనకున్న వ్యవసాయ పొలంలో దాదాపూ 50కేజీలున్న వరిగడ్డి మోపులను ట్రాక్టర్‌లో నింపుతున్నారు. ఈ క్రమంలో వరిగడ్డి మోపు ట్రాక్టర్‌లో నుంచి జారీ యాదయ్య మెడపై పడింది. దాంతో ఆయన అక్కడికక్కడే స్పృహ కోల్పోయాడు. హుటాహుటిన అతన్ని ఆస్పత్రికి తరలించారు. ఉత్తమ వైద్యం కోసం ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించారు. లిమ్స్ ఆస్పత్రి వైద్య బృందం స్కానింగ్ నిర్వహించగా యాదయ్య మెడభాగం లోపల ఎముక ఫ్రాక్చర్



అయిందని నిర్ధారించారు. దీంతో మెడ ఎముక సరైన స్థితిలోకి చేరాలంటే ఆపరేషన్ తప్పదనిసరని వైద్యులు సూచించారు. దీంతో లిమ్స్ వైద్య బృందం సర్జరీ చేసి సరైన వైద్యం అందించారు. ఆపరేషన్ విజయవంతమైంది. యాదయ్య ప్రస్తుతం సురక్షితంగా ఉన్నారు. ఈ తరహా సర్జరీ పట్నం ఆస్పత్రిలో నిర్వహించడం ఇదే ప్రథమమని వైద్యులు తెలిపారు. అదేవిధంగా విరాట్ అనే మరి విద్యార్థికి లివర్ సమస్యతో బాధపడుతున్నాడు. అయితే అతని కుటుంబ సభ్యులకు ఉన్నతమైన వైద్యం అందించే స్తోమత లేదు. ఈ క్రమంలో లిమ్స్ హాస్పిటల్ వైద్యులు అతి తక్కువ ఖర్చుతో స్వల్ప కాలంలోనే నయం చేశారు. దాంతో ఆ బాలుడు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ విశ్వనాథ్, ఆర్థో అభిలాష్, అనస్థీషియా గౌతమ్ రెడ్డి, న్యూరో సర్జన్ గౌతమ్ రెడ్డి, ఫైజిషియన్ దినేష్, పీడియాట్రీషియన్ మార్కండేయ, జనరల్ సర్జన్ రామరాజు, గైనకాలజిస్ట్ లౌక్య, జనరల్ సర్జన్ చంద్రహాస్, నిర్వహకులు భాషా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులను కలిసిన కలెక్టర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

రంగారెడ్డి జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల పోలీసు పరిశీలకులుగా ఇండియన్ పోలీస్ సర్వీసెస్ 2006 బ్యాచ్ కు చెందిన ఉత్పల్ కుమార్ నస్కర్, ఇండియన్ పోలీస్ సర్వీసెస్ 2011 బ్యాచ్ కు చెందిన అజిత్ సింగ్ యాదవ్‌లను భారత ఎన్నికల కమిషన్, రంగారెడ్డి జిల్లాకు పోలీస్ పరిశీలకులుగా నియమించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ తెలిపారు. 48-ఇబ్రహీంపట్నం, 49-ఎల్బీనగర్, 50-మహేశ్వరం, 51-రాజేంద్రనగర్ నియోజక వర్గములకు ఉత్పల్ కుమార్ నస్కర్, 52-శేరిలింగంపల్లి, 53-చేవెళ్ల, 83-కల్వకుర్తి, 84-షాద్‌నగర్ నియోజక వర్గములకు అజిత్ సింగ్ యాదవ్ నియమితులయ్యారు. శుక్రవారం జిల్లాకు చేరుకున్న పోలీస్ పరిశీలకులు ఉత్పల్ కుమార్ నస్కర్, అజిత్ సింగ్ యాదవ్ లకు జిల్లా ఎన్నికల



అధికారి, కలెక్టర్ భారతి హొలీకేరీ అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి సాదరంగా ఆహ్వానం పలికారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ విభాగం వారు జిల్లాలో చేపడుతున్న కార్యకలాపాలు చేపట్టాలని తెలిపారు.

సి-విజిల్ యాప్‌ను సద్వినియోగించాలి

జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ భారతి హొలీకేరి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

శాసన సభ ఎన్నికలు పారదర్శకంగా జరగడానికి ప్రజలు సి-విజిల్ యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భారతి హొలీకేరీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఓటర్లను ప్రలోభాలు పెట్టినా, ఓటరును భయభ్రాంతులకు గురి చేసిన లేదా బలవంతంగా ప్రభావితం చేసిన సి-విజిల్ యాప్ ద్వారా ఎవరైనా సరే సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదు అందిన 100 నిమిషాల్లో సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ కమిషన్ ప్రజల చేతిలో సి-విజిల్ అనే బ్రహ్మాస్త్రం పెట్టిందని తెలిపారు. ఆండ్రాయిడ్ మొబైల్ ఉన్న ఎవరైనా సరే సివిజిల్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు అన్నారు. సమస్యను ఎప్పటికప్పుడు కెమెరా ఆన్ చేసుకొని ఫోటో లేదా వీడియో తీసి సమస్యను సంక్షిప్తంగా టైప్ చేసి పంపించాల్సి ఉంటుందని తెలిపారు. సి-విజిల్ ద్వారా చేసే ఫిర్యాదుదారుల పేర్లు గోప్యంగా ఉంచబడుతుందనీ తెలిపారు. ఎన్నికలు సజావుగా పారదర్శకంగా జరగాలంటే ప్రజలు తమ కళ్లముందు కనిపిస్తున్న అన్యాయాన్ని వెంటనే సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సివిజీల్ యాప్ సురక్షితమైనదనీ, దీనిని ఆపరేటింగ్ చేయడం సైతం చాలా సులువైనదన్నారు. ఇంగ్లీష్ లో కానీ తెలుగులో కానీ సమస్యను పంపించ వచ్చని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని ప్రజలు సి-విజిల్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.



మంచిరేవులలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్

మంచిరేవుల గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రకాష్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ మేకల ప్రవీణ్ యాదవ్, నార్సింగి సహకార సంఘం వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొన్న రమేష్, డైరెక్టర్ మహేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, సాయి కమార్, రాజశేఖర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేసిన కస్తూరి నరేందర్

నవతెలంగాణ-గండిపేట్

రాజేంద్రనగర్ కాంగ్రెస్ అభ్యర్థి కస్తూరి నరేందర్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులతో కలిసి పుపాల్‌గూడ శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నార్సింగి మంచిరేవుల అప్ప బండ్లగూడ హారమైసమ్మ కిస్మత్పూర్ బుద్వేల్ రోడ్డు మీదగా రాజేంద్రనగర్ ఆర్డీఓ ఆఫీస్ కు ర్యాలీగా తరలి వెళ్లారు. నార్సింగి ,మణికొండ,బండ్లగూడ కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని దీమా వ్యక్తం చేశారు. నాయకులు డప్పుదరులతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మణికొండ నార్సింగి బండ్లగూడ కాంగ్రెస్ కార్యకర్తలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు,మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌ను కలిసిన నార్సింగి నాయకులు

నవతెలంగాణ-గండిపేట్



కస్తూరి నరేందర్ కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వెళ్లే ముందు నార్సింగి కాంగ్రెస్ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెసును గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవేందర్, దుడ్డు శ్రీనివాస్, అమర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కదం తొక్కిన ఎర్రసైన్యం

- ఎరుపెక్కిన ఇబ్రహీంపట్నం
- డప్పు చప్పుళ్లతో దద్దరిల్లిన నగరం
- అట్టహాసంగా సీపీఐ(ఎం) అభ్యర్థి పి. యాదయ్య నామినేషన్
- హాజరైన కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు
- భారీగా తరలివచ్చిన నియోజకవర్గ ప్రజలు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

సీపీఐ(ఎం) అభ్యర్థి పి.యాదయ్య నామినేషన్

ఇబ్రహీంపట్నం సీపీ(ఎం) అభ్యర్థిగా పి.యాదయ్య నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు ముందు పార్టీ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. నియోజకవర్గం నలుమూలల నుంచి కార్యకర్తలు, అనుబంధ సంఘాల కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఎర్ర జెండా రెపరెపలతో పట్టణమంతా ఎరుపెక్కింది. ఎర్రదండు కార్యకర్తలతో ముందుకు సాగింది. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న ఇబ్రహీంపట్నంలో భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలి వచ్చారు.

రాష్ట్రానికి పట్టిన చీడ పురుగులు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అని ఎమ్మెల్యే అభ్యర్థి యాదయ్య అన్నారు. పేదల పక్షాన నిలిచి పేద ప్రజల పరిష్కారానికి కృషి చేసేది సీపీఐ(ఎం) పార్టీనే అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

తరలివచ్చిన మహిళలు

యాదయ్య నామినేషన్ సందర్భంగా భారీ ర్యాలీకి నియోజకవర్గ వ్యాప్తంగా మహిళా లోకం తరలి వచ్చింది. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో మహిళల ఆగ్రభాగాన నిలిచి ముందుకు సాగారు. అభ్యర్థి పగడాల యాదయ్య ప్రజలకు అభివాదం చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. కార్యకర్తల నినాదాల హోరుతో ప్రదర్శన సాగింది.

అందరూ చూపు సీపీఐ(ఎం) వైపు..

ఎన్నికల్లో ఎత్తులు, పొత్తులు ఉంటాయన్న చర్చల నేపథ్యంలో సీపీఐ(ఎం) నామినేషన్ వేస్తుండడంతో అందరూ చూపు సీపీఐ(ఎం) వైపే మళ్లింది. ఊహించని రీతిలో ప్రజలు తరలిరావడం, భారీ ప్రదర్శనతో నాగార్జునసాగర్ రహదారి కిటకిట లాడింది. ప్రధాన పార్టీల అభ్యర్థులకు సీపీఐ(ఎం) భయం పట్టుకుంది.













ఇబ్రహీంపట్నం గడ్డపై ఎర్రజెండా ఎగరాలి

- సీపీఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం గడ్డపై ఎర్రజెండా ఎగరాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్ పిలుపునిచ్చారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు గుణపాఠం చెప్పాలన్నారు. విలువైన ఓటును అమ్ముకోవద్దని, ఎర్రజండాను నమ్ముకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పి.యాదయ్య నామినేషన్‌కి ముందు ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య, జాన్‌వెస్లీ, జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్‌తోకలిసి ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్మిక విధానాలను అవలంబిస్తున్నదని చెప్పారు. లౌకిక, ప్రజాస్వామిక విలువలకు తిలోదకాలు ఇస్తుందని మండిపడ్డారు. అనేక ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని పేదలకు భూములు పంపిణీ చేయాలని కోరారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కోసం పోరాటం చేస్తున్నామన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండాలో భాగంగానే హిందూ దేశంగా మార్చాలని ప్రయత్నాలు చేస్తుందన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య వాధులు, మీడియాను, ప్రతిపక్షాలను అణచివేతకు గురి చేస్తుందన్నారు. రాజ్యాంగానికి రక్షణ లేకుండా హక్కులను అణచి వేస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రక్షణ కల్పించాలని సీపీఐ(ఎం) కోరుతోందన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడే వారున్నరంటే కేవలం కమ్యూనిస్టులేనన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కలిసి పని చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ మునుగోడు ఎన్నికల అనంతరం బీజేపీకి వంతపాడుతోందన్నారు. లిక్కర్ కేసుల నుంచి ఉపశమనం పొందేందుకు ఆస్తులు కాపాడుకునేందుకు కమ్యూనిస్టులను దూరం చేసుకుందన్నారు. ఏక పక్షంగా సీట్లు ప్రకటించారన్నారు. కాంగ్రెస్ కూడా తక్కువేమీ కాదన్నారు. దేశవ్యాప్తంగా ఏర్పడిన ఇండియా కూటమిలో కలిసి పని చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ ఆహ్వానించిందన్నారు. కానీ సీట్ల విషయంలో కూడా ఆ పార్టీ ద్వంద వైఖరి అవలంభించిందన్నారు. ఈ తరుణంలో రాష్ట్రంలో ఒంటరి పోరాటం చేసేందుకు సీపీఐ(ఎం) ముందుకు సాగుతోందన్నారు. పోరాటాల కేంద్రంగా ఉన్న ఇబ్రహీంపట్నంలోనూ పోటీ చేస్తున్నామన్నారు. ఈ గడ్డపై ఎర్రజెండాను ఎగరేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.సామెల్, బి.మధుసూదన్‌రెడ్డి, డి.జగదీష్, శోభన్, కవిత, చంద్రమోహన్, రాజు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింహా, సీహెచ్ జంగయ్య, శ్యాంసుందర్, ఈ నర్సింహా, జగన్, శ్రీనివాస్‌రెడ్డి, రాంచందర్, కిషన్, రవి, అంజయ్య ఆయా గ్రామాల సర్పంచ్, ఎంపీటీసీలు, పార్టీ గ్రామ కార్యదర్శులు, శాఖ కార్యదర్శులున్నారు.

కార్పొరేట్ శక్తులకు.. అణగారిన వర్గాల మధ్య పోరు

- ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ఇబ్రహీంప్నటం నియోజకవర్గంలో కార్పొరేట్ శక్తులకు అణగారిన వర్గాల మధ్య అసెంబ్లీ ఎన్నికల పోరు కొనసాగుతుందని ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్య అన్నారు. ఈ ప్రాంతంలో కమ్యూ నిస్టులు ప్రాతినిధ్యం వహించిన సమయంలో చేపట్టిన అభివృద్ధి తప్పా మరేమీ లేదన్నారు. ప్రస్తుతంలో అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలు పేద ప్రజల భూములు లాక్కొని వేల కోట్లు దండుకుని ఫామ్ హౌజ్‌ల్లో రెస్ట్ తీసుకుంటున్నారన్నారు. అలాంటి నాయకులను గెలిపిస్తే పేదల ప్రజల సమస్యలు వారికి పట్టవని తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న కిషన్‌రెడ్డి ఈ ప్రాంతానికి సాగునీరు తెచ్చే ప్రయత్నం చేయలేదన్నారు. కమ్యూనిస్టు ప్రాతినిధ్యం వహించిన సమయంలో ఈ ప్రాంత ప్రజల దాహం తీర్చేందుకు కృష్ణ జలాలు తీసుకొచ్చినట్టు గుర్తు చేశారు. రవాణా విస్తరణ పనుల్లో భాగంగా డబుల్ రోడ్ల నిర్మాణం చేపట్టమన్నారు. కమ్యూనిస్టులు పేదలకు పంపిణీ చేసిన భూములను బీఆర్ఎస్ హెచ్‌ఎమ్‌డీఏ పేరుతో పేదల నుంచి వేల ఎకరాలు లాక్కొని దోచుకుంటోందన్నారు. ఫార్మాసిటీ పేరుతో రైతుల భూములు గుంజుకుని పరిహారం ఇవ్వకుండ రైతులను ఇబ్బంది పెట్టిన చరిత్ర ఈ ప్రాంత ఎమ్మెల్యేదేనని విమర్శించారు. ఇలాంటి దగకోరు నాయకులను చట్ట సభలకు పంపిస్తే ప్రయోజనం లేదన్నారు. 'ఎర్రజెండా బిడ్డగా మీ ముందుకు వచ్చా.. నన్ను ఆధారించి చట్ట సభలోకి పంపిస్తే.. మీ గొంతునై వినిపిస్తా' అని యాదయ్య అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

పోరాడే దమ్ము ఎర్రజెండాదే..

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గాడిగళ్ల భాస్కర్

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ధన బలంతో కూడిన రాజకీయాలు చేస్తున్న తరుణంలో డబ్బు లేకుండా కనీసం చిన్న మీటింగ్ కూడా పెట్టలేని బూర్జవా పార్టీలకు ధీటుగా ఎర్రజెండా నిలిచి పోరాడుతుందంటే అది ఎర్రజెండా బిడ్డల పోరాట పటిమ అని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి గాడిగళ్ల భాస్కర్ అన్నారు. బూర్జవా పార్టీల ప్రలోబాలకు తలొగ్గకుండ ఎర్రజెండా నీడలో పనిచేస్తున్న కార్యకర్తల ఆశయాలు గొప్పవన్నారు. ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను గెలిపించి చట్ట సభల్లో పేద ప్రజల గొంతు వినిపించే అవకాశం ఇవ్వాలని కోరారు.

కల్వకుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డ





- వేలాదిమంది కార్యకర్తలతో నామినేషన్ దాఖలు చేసిన కసిరెడ్డి
- ఆమనగల్ నుంచి కల్వకుర్తి వరకు పార్టీ శ్రేణుల భారీ ర్యాలీ
- పాల్గొన్న వంశీచంద్ రెడ్డి, బాలాజీ సింగ్, సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి, ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి గడ్డ కాంగ్రెస్ అడ్డ అంటూ నినాదిస్తూ శుక్రవారం వేలాదిమంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో పాటు పార్టీ ప్రముఖులతో కలిసి ఆయన కడ్తాల్ మండలంలోని మైసిగండి మైసమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమనగల్ పట్టణంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మెన్ బాలాజీ సింగ్ తదితరులతో కలిసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బైకులతో పాటు ఇతర వాహనాలలో కసిరెడ్డి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో కల్వకుర్తికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి హాజరై మాట్లాడారు. కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకునే శక్తి ఇతర ఏపార్టీలకు లేదని చెప్పారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రస్తుత తమ స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యా నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఖలీల్, ఎంపీపీలు అనిత విజయ్, కమ్లి మోత్యా నాయక్, శెట్టిపల్లి సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, బిచ్యా నాయక్, మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య, సీనియర్ నాయకులు గుర్రం కేశవులు, వస్పుల జంగయ్య, అప్పం శ్రీను, కాలే మల్లయ్య, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ నాయకులు కృష్ణ నాయక్, వస్పుల శ్రీశైలం, అలీం, నాజర్, వస్పుల శ్రీకాంత్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే నా బలం నా బలగం



- షాద్‌నగర్ అభివృద్ధి కోసం నన్ను ఆశీర్వదించండి
- ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-షాద్‌నగర్



ప్రజలే నా బలం, నా బలగమని కరోనా కాలంలో ప్రజల కష్టాలను దగ్గర నుంచి చూశానని ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలో సుమారు 40 వేల మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. సాయి బాలాజీ టౌన్ షిప్ నుండి మొదలైన ర్యాలీ ముఖ్య కూడలి నుండి ప్రభుత్వ ఆస్పత్రి వరకు చేరుకుంది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. నాకు ఎలాంటి పదవి లేకున్నా నేను ప్రజల మధ్యనే ఉన్నానని, అధికారం కోసం ఎప్పుడు పాకులాడలేదని అన్నారు. 'నన్ను నమ్మిన ప్రజలకోసం ఎక్కడిదాకనైనా వెళ్తానని, నన్ను గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలపై ఎలాంటి కేసులు ఉండవని' అన్నారు. షాద్‌నగర్ అభివృద్ధి కోసం తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ అభ్యర్థి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో జబర్దస్త్ ఫేమ్ కొమురం ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోహన్ సింగ్, లష్కర్ నాయక్, ఆకుల ప్రదీప్, విజయభాస్కర్, పాండురంగారెడ్డి, ఇష్మాక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీని వీడిన ఎంపీటీసీ

నవతెలంగాణ-తలకొండపల్లి

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని మండలాధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు భగవాన్‌రెడ్డితో కలిసి చంద్రధన గ్రామంతో పాటు లిబియా, నల్లరాళ్ళ, బుడ్డియ్య, లక్ష్మణ్, ఫూల్ సింగ్ తండాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా చంద్రధన గ్రామానికి చెందిన ఎంపీటీసీ బండేల సుధాకర్‌రెడ్డి అధికార బీఆర్ఎస్ పార్టీని వీడి కసిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, అంజయ్య గుప్తా, మాజీ ఎంపీటీసీ రాములు, గ్రామ అధ్యక్షులు శంకర్ రెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, అజీజ్, అల్వాల్‌రెడ్డి, హరీఫ్, రవీందర్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, కృష్ణ, రమేష్ యాదవ్, భిక్షీ రఘు, చిత్తరంజన్ దాస్, శ్యాంసుందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అజీమ్, విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



నామినేషన్ దాఖలు చేసిన తల్లోజు ఆచారి



అభిమానులు, బీజేపీ శ్రేణుల భారీ బైక్ ర్యాలీ

నామినేషన్‌కు హాజరైన ప్రముఖులు

నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమనగల్ పట్టణం నుంచి కల్వకుర్తి వరకు ఆయన అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా 6వ సారి పోటీ చేస్తున్న ఆచారి గత ఎన్నికల్లో రెండు పర్యాయాలు అతి తక్కువ ఓట్లతో ఓటమి పాలయ్యారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో తాడో పేడో తేల్చుకోవాలనే లక్ష్యంతో ఆచారితో పాటు ఆయన అనుచరులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.



ఈ సారి తప్పకుండా తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపాలని ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను వేడుకుంటున్నారు. నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి భగవాన్ ఖుబ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్, తాలూకా కోకన్వినర్ గోరటి నర్సింహ, మండల, పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ రావు, శ్రీకాంత్ సింగ్, మున్సిపల్ చైర్మెన్ నేనావత్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మెన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, తల్లోజు విజయ్ కృష్ణ, కృష్ణ యాదవ్, చెన్నకేశవులు, నాయకులు కేకే శ్రీను ముదిరాజ్, బైకని శ్రీశైలం యాదవ్, కండె సాయి, జనిగెల గిరి, రవి రాథోడ్, కోఆప్షన్ సభ్యులు యాదమ్మ, మేడిశెట్టి శ్రీధర్, పాషా తదితరులు పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన బంగారిగళ్ళ ఈశ్వరమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ బాధిత కుటుంబానికి రూ.3 వేలు తన నాయకుల ద్వారా అందజేశారు. మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ రూ. 3 వేలు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ హనుమంతు కుమారుడు పేరుమల్ల శ్రీశైలం గురువారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ. 3వేలు అందజేశారు. కార్యక్రమంలో బేగరి రాములు,గంజి శ్రీనివాసులు, కటికెల శేఖర్ యాదవ్, చెన్నయ్య, నిదురం యాదయ్య, నిదురం అశోక్, శ్యాంసుందర్ రెడ్డి, కటికల మల్లేష్ యాదవ్, రాఘవాచారి, పాలాదిరామయ్య, సొల్లు మల్లయ్య,బంగారి గళ్ల ప్రవీణ్ కుమార్, సొల్లు పోచయ్య ఆవుల గణేష్, ముసిలి వెంకటేష్, ఆవుల బాలకిష్టయ్య, బేగరి రామకృష్ణ, బైండ్ల కృష్ణ, నిదరం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



భారీ ఎత్తున నామినేషన్‌కు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని వివిధ అన్ని గ్రామాల నుంచి దేవునిపడకల్, వెంకట్రావుపేట్, గట్టు ఇప్పలపల్లి, ఖానాపూర్ నుంచి నాయకులు భారీ ఎత్తున్న నామినేషన్‌కు తరలివెళ్లారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని ఆ పార్టీ మండలాధ్యక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి కోరారు. తరలివెళ్లిన వారిలో కిసాన్ సెల్ నాయకులు మోహన్‌రెడ్డి, అంజయ్య గుప్తా, మాజీ ఎంపీటీసీ రాములు, సర్పంచ్ శ్రీశైలం, గ్రామ అధ్యక్షులు శంకర్‌రెడ్డి, నాయకులు జనార్దన్ రెడ్డి, అజీజ్, అల్వాల్ రెడ్డి, హరీఫ్, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, కృష్ణ, రమేష్ యాదవ్, భిక్షీ రఘు, చిత్తరంజన్ దాస్, శ్యాంసుందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అజీమ్, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోండి'

నవతెలంగాణ-కేశంపేట

రైతులు, ఖాతాదారులు కెనరా బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కేశంపేట గ్రామ సర్పంచ్ తలసాని వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏటీఎం కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఏటీఎం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ వెంకట్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఏటీఎం సౌకర్యం లేక రైతులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వారిని దృష్టిలో పెట్టుకుని ఏటీఎం కేంద్రాన్ని ప్రారంభించడం పట్ల బ్యాంక్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. చీఫ్ మేనేజర్ విజయకుమార్ మాట్లాడుతూ చిన్నచిన్న లావాదేవీలకు బ్యాంకుకు వెళ్లకుండా ఏటీఎం కేంద్రంలో 50 వేల రూపాయల వరకు డిపాజిట్, 40వేల వరకు విత్ డ్రాలు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది శ్రీహరి, వీరేష్ వినియోగదారులు రమేష్ గౌడ్, శ్రీనివాసులు గుప్తా, మాధవరెడ్డి, మంచ వెంకటయ్య, దేవుజా నాయక్, జావిద్, రమణగౌడ్, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



యాగ,హెూమాలతో సకలజనులు సంతోషం

- కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్

నవతెలంగాణ-కేశంపేట



యాగాలు, హెూమాలు చేయడం ద్వారా భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడు ప్రజలపై ఉంటాయని తద్వారా సకలజనులు సుఖసంతోషంగా జీవిస్తారని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో గత మూడు రోజులుగా కన్నులపండువగా సాగుతున్న యాగ, హెూమాలు, శ్రీసీతారామాంజనేయ, దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించారు.శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా డోలు, బ్యాండ్ మేళాలతో, సన్నాయి వాయిద్యాలతో గ్రామస్తులు ఎంపీపీకి ఘన స్వాగతం పలికారు. శాలువాలు పూలమాలతో ఆయనను సత్కరించారు. పూజల్లో పాల్గొన్న అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ గ్రామం సుభిక్షంగా ఉండాలనే ఉద్దేశంతో అందరూ ఏకమై గొప్ప మనస్సుతో దైవకార్యాన్ని చేయడం సంతోషకరమన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మానవుడు తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడని, దైవభక్తితో ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని ప్రతి ఒక్కరూ దైవభక్తితోపాటు సామాజిక సేవ భావాలను కలిగి ఉండాలన్నారు. సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖసంతోశాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలంగౌడ్, ఎంపీటీసీ దిద్దెల లక్ష్మమ్మ లక్ష్మయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కల క్ష్మీనారాయణగౌడ్,కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్,నవీన్ కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, యాదగిరిరావు, జగన్ రెడ్డి, వెంకటయ్య, వెంకటేష్ ముదిరాజ్, ఆంజనేయులు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకాష్ గౌడ్‌ను ఓడిస్తాం

- వట్టినాగులపల్లిలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-గండిపేట్



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను చిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్ సీనియర్ యువ నాయకులు గణేష్‌సింగ్ అన్నారు. శుక్రవారం వట్టినాగులపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. విప్రో బాధితులకు, రోడ్డు బాధితులకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించాలి

- కాంగ్రెస్ మున్సిపల్ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్

నవతెలంగాణ-గండిపేట్



రాజేంద్రనగర్ గడ్డపైన కాంగ్రెస్ గెలుపు ఖాయమని కాంగ్రెస్ మున్సిపల్ కార్యదర్శి మైలారం ప్రదీప్ కుమార్ తెలిపారు. అభివృద్ధి చేయని బీఆర్ఎస్‌ను ఓడించాలన్నారు. శుక్రవారం వట్టినాగులపల్లి గ్రామంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు ప్లాన్ ప్రకారమే దాడులు

- కాంగ్రెస్ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి
- రాచకొండ పోలీసు కమిషనర్ చౌహాన్‌కి వినతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి



కాంగ్రెస్ నామినేషన్ ర్యాలీపై ముందస్తు పథకం ప్రకారమే రాళ్ల దాడి చేశారని, బీఆర్ఎస్ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ మేరకు రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహన్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారితో అనుమతి తీసుకొని గురువారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నామినేషన్ కి ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయానికి వెళ్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ జన ప్రభంజనాన్ని చూసి ఓర్వలేని మంచిరెడ్డి కిషన్ రెడ్డి తన అనుచరులతో రాళ్ల దాడి చేపించాడని ఆరోపించారు. పోలీసులు నిష్పక్షపాతంగా సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

షాద్‌నగర్ అసెంబ్లీ బరిలో 24 మంది అభ్యర్థులు

- ముగిసిన నామినేషన్ల పర్వం

నవతెలంగాణ-షాద్‌నగర్

షాద్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ బరిలో 24 మంది నిలిచారు. ఈ నెల 3 నుంచి ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ ఎన్నికలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. చివరి రోజున 14 మంది నామినేషన్లను దాఖలు చేశారు. ఈ నెల 13వ తేదీన స్క్రూటిని ప్రక్రియ ఉండనున్నట్టు ఎన్నికల అధికారి వెంకట మాధవరావు తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా అసెంబ్లీ బరిలో అధిక సంఖ్యలో నిలవడం విశేషం.

అభ్యర్థులు వీరే

బీఆర్ఎస్ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే అంజయ్య



యాదవ్, కాంగ్రెస్ నుంచి వీర్లపల్లి శంకర్, భారతీయ జనతా పార్టీ నుండి అందే బాబయ్య, బహుజన సమాజ్ పార్టీ నుండి ప్రశాంత్ ముదిరాజ్, రాము, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ నుండి బిక్షపతి, శివకుమార్, ఆల్ ఇండియా సమతా పార్టీ నుండి రహమద్దీన్, యువ తులసి పార్టీ అభ్యర్థిగా నవీన్



కుమార్, జై స్వరాజ్ పార్టీ అభ్యర్థిగా మహమ్మద్ కాజా, స్వతంత్ర అభ్యర్థులుగా మద్దెల చంద్రమౌళి, సత్యనారాయణ రెడ్డి, అంజయ్య, ఎమ్మె సంతోష్ కుమార్, బయ్యకారి రవీందర్, అందే రాజేశ్వర్, ఆలుగడ్డ ప్రవీణ్ కుమార్, కేతురు రాఘవేందర్ అసెంబ్లీ అభ్యర్థులుగా బరిలో నిలిచారు.

నామినేషన్‌కు ర్యాలీగా వెళ్లిన నాయకులు



నవతెలంగాణ-గండిపేట్

బీఆర్ఎస్ అభ్యర్థి టి ప్రకాష్ గౌడ్ నామినేషన్



సందర్భంగా నార్సింగి మణికొండ బండ్లగూడ మున్సిపాలిటీల నుంచి కార్యకర్తలు అభిమానులు



పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్లారు. కార్లు బైకుల పైన ర్యాలీగా బయలుదేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామేశ్వరం నరసింహ, చైర్ పర్సన్లు, కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'నేడు మాదిగ విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి'

నవతెలంగాణ-తలకొండపల్లి

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం చేపట్టిన శనివారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే స్పర్జన్ రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. 30 ఏండ్ల నుంచి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషి మరువలేనిదని ఎన్నో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగల ఓట్లతో గట్టెక్కిన తర్వాత వర్గీకరణ అంశాన్ని పార్లమెంటు బిల్లు పెట్టేందుకు




నిరాకరించి మాదిగలను ఎన్నో ప్రభుత్వాలు మోసం చేశాయని అన్నారు. బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అధికారం వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చారని ఆ మాట ని లబెట్టుకోవాల్సిన అవసరం వుందని గుర్తుచేశారు. మందకృష్ణ మాదిగ మహా విశ్వరూప పాదయాత్రతో కేంద్ర ప్రభుత్వ బిజెపి పై ఒత్తిడి తేచ్చారని వారు ఇచ్చిన హామీని నెరవేర్చే సమయం వచ్చిందని అన్నారు. శనివారం హైదరాబాదులోని పరేడు గ్రౌండ్‌లో నిర్వహించే మహాసభ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

కల్వకుర్తిని అభివృద్ధి చేస్తాం







- రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్

నవతెలంగాణ-తలకొండపల్లి

కల్వకుర్తి ఎమ్మెల్యేగా జైపాల్ యాదవ్‌ను గెలిపించాలని రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగరావుపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఇతర రాష్ట్రాల్లో లేవన్నారు. అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మండలాధ్యక్షుడు శంకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ,సీనియర్ నాయకుడు ఒరుగంటి వెంకట్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,మండల కో ఆప్షన్ ఇమ్రాన్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, వెంకటేశ్వర రెడ్డి,ఎలమంద రెడ్డి,యాదయ్య,ప్రతాప్ రెడ్డి, మహేష్, మల్లేష్, విజయ్, సత్యం, మధు, శ్రీశైలం వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేగా మరోసారి రోహిత్‌రెడ్డిని గెలిపించండి

- ప్రచారంలో ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తిరెడ్డి





నవతెలంగాణ-తాండూరు

తాండూరు ఎమ్మెల్యేగా రోహిత్ రెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సతీమణి ఆర్తి రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 25వ వార్డ్‌లో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డ్‌లో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ శోభా రాణి, పొట్లి మహారాజ్ దేవాలయ చైర్మన్ భాను, పరిమళ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి తాండూరు ఎంపీపీ, ఎల్మకన్నా పీఏసీఎస్ చైర్మన్



- పార్టీలోకి ఆహ్వానించిన డీసీసీ డైరెక్టర్ రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్‌రెడ్డి



నవతెలంగాణ-తాండూర్ రూరల్

మండలంలో టీడీపీ, బీఆర్ఎస్‌ల్లో సేవలు చేస్తూ మహేందర్ రెడ్డి ముఖ్య అనుచరుడుగా పేరున్న తాండూరు మండలం సంగం కాలన్‌కు చెందిన రవీందర్‌గౌడ్ తాండూర్ మండల జడ్పీటీసీగా పనిచేశారు. 2019లో రవీందర్‌గౌడ్ సతీమణి అనిత గౌడ్‌ను ఎంపీటీసీగా గెలిపించుకొని ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. రవీందర్‌గౌడ్ ప్రస్తుతం తాండూరు మండలం ఎల్మకన్న పీఏసీఎస్ చైర్మన్‌గా ఉమ్మడి రంగారెడ్డి డీసీసీబీ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఆయన అనుచరుడికి పార్టీ టికెట్ కేటాయించకపోవడంతో ఆ సహనానికి గురై కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ వికారాబాద్ జిల్లా డీసీసీ డైరెక్టర్ రామ్మోహన్ రెడ్డి, తాండూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ..పార్టీలో కీలకంగా ఉంటూ పని చేసిన గుర్తింపు లేకపోవడంతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఆఖరిరోజు 25 నామినేషన్లు దాఖలు

- మొత్తం 39 మంది 58 నామినేషన్లు దాఖలు





నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

శాసనసభ ఎన్నికల మొదటి ఘటమైన నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక బరిలో నిలిచే అభ్యర్థుల ఎవరనేది తేలాల్సి ఉంది. వీటిని పరిశీలన చేయనున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం దరఖాస్తుల పరిశీలన చేసి సరైన దరఖాస్తులను పరిగణలోకి తీసుకొనున్నారు. ఆ జాబితాను ప్రకటించిన అనంతరం బరిలో నుంచి నిష్క్రమించే వారి నుంచి దరఖాస్తు స్వీకరించనున్నారు. తుది జాబితను ప్రకటించి పోటీలో ఉండే అభ్యర్థులు తేలనుంది. అదే విధంగా ఆయా పార్టీల అభ్యర్థులు పార్టీ అధినాయకత్వం ఇచ్చిన బీఫాములను అందజేయాల్సి ఉంది. అనంతరం గుర్తులు వస్తాయి ఇక రెండో ఘటమైన గుర్తులు తీసుకొని ప్రచార పర్వంల్లోకి దూకడమే తరువాయి. ఇబ్రహీంపట్నం శాసనసభకు మొత్తం 39 మంది అభ్యర్థులు 58 నామినేషన్లను దాఖలు చేశారు. చివరి రోజు శుక్రవారం 24 మంది అభ్యర్థులు 25 నామినేషన్లు వేశారు. చివరి రోజు సీపీఐఎం అభ్యర్థులు పి.యాదయ్య, బిఎస్పీ అభ్యర్థి జి.మల్లేష్, ఇండియా ప్రజాబంధు పార్టీ అభ్యర్థి సయ్యాద్ సిద్దిక్యూల్ల హుసేని, బిఎస్పి అభ్యర్థి నోముల దయానంద్ గౌడ్, ఎడిఆర్పి అభ్యర్థి కందాల కిషన్ రెడ్డి , తెలంగాణ జాగీర్ పార్టీ ప్రతాప్ సింగ్ రాయుడు, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి గోసుకొండ ప్రద్వీరాజ్, జన శంకారావం పార్టీ అంబోత్ ప్రవి, గణ సురక్ష పార్టీ అభ్యర్థి కంబాలపల్లి రవీంద్ర ప్రసాద్, భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి సిహెచ్ కళావతి, ప్రజా వెలుగు అభ్యర్థి బచ్చుగళ్ల సైదులు, టిసిపిఐ కొంత్తం మాధవరెడ్డి తమ నామినేషన్లు దాఖలు చేశారు. కాగ స్వతంత్ర అభ్యర్థులు చిక్కుడు గుండాలు, సోలీపూరం వెంకటరామిరెడ్డి, మిర్జాపూర్ రవి, రమావత్ పద్మ, జయంత్ ప్రసాద్ నాయుడు, సభావ దేవ్ం, బోడ సామెల్, నోముల కార్తీక్ కుమార్, దండెం రాంరెడ్డి, డబ్బీకర్ శ్రీనివాస్, కె.రవీందర్ రెడ్డి, సిహెచ్. వీరేష్ తమ నామినేషన్లు -ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డికి అందజేశారు.

నామినేషన్ల ప్రక్రియ సమాప్తం

- ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్ల దాఖలు
- ప్రచారంలో నిమగ్నమైన అభ్యర్థులు





నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లు ప్రక్రియ శుక్రవారంతో పూర్తయింది వికారాబాద్ జిల్లాలోని తాండూర్ కొడంగల్ పరిగి వికారాబాద్ నియోజకవర్గాల్లో బి ఆర్ ఎస్ కాంగ్రెస్ బీఎస్పీ బిజెపి పార్టీల అభ్యర్థులతోపాటు అనేకమంది స్వతంత్ర అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్లు దాఖలు చేశారు ఈ నెల పదో తేదీన నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగుస్తుండడంతో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్‌లో వేసే అభ్యర్థులు మంద బలంతో హంగామా చేయకుండా ముఖ్య నాయకులతో కలిసి నామినేషన్లు వేశారు దీంతో నామినేషన్ కేంద్రాల దగ్గర ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ పూర్తయింది దీంతో వివిధ పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేయనున్నారు ఈనెల 13న నామినేషన్ల పరిశీలన ఈనెల 15న నామినేషన్ల ఉపసమరణ అనంతరం అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేయమన్నారు ఇప్పటికే గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు క్షేత్రస్థాయిలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల మేనిఫెస్టో పై ఆధారపడి వారు ఇచ్చిన హామీలను ప్రజలకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు ప్రధానంగా కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డులపై ప్రచారం ముమ్మరం చేయగా బీఆర్ఎస్ పార్టీ గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చిన హామీలు వాటి స్థాయి పెంపు ప్రస్తుతం చేపట్టబోయే పథకాల గురించి వివరించి ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇక 15 రోజులకు పైబడి ఎన్నికల ప్రచారానికి వ్యవధి ఉండడంతో ప్రధా న పార్టీలు ఓటర్లను ఆకర్షించుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేసి సైలెంట్‌గా వైలెంట్ ప్రచారం సాగిస్తున్నారు ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ బీఎస్పీ పార్టీలు ముందంజలో ఉన్నాయి. ఈ నెల 30న పోలింగ్ అనంతరం అభ్యర్థుల భవితం ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.


బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-మర్పల్లి

మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటి ప్రచారాన్ని బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-కేశంపేట

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన కేశంపేట మండలం అల్వాల్ గ్రామ శివారులో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ బిఎస్ఎస్ వరప్రసాద్ కథనం ప్రకారం వివరాలు ప్రకారం ఎక్లాస్ ఖాన్‌పేట గ్రామానికి చెందిన వరికుప్పల మొగిలి అను వ్యక్తి పల్సర్ బైక్ పై తన ఇంటి నుండి కొత్తపేట గ్రామానికి బ యలుదేరాడు. ఆల్వాల్ గ్రామ శివారులోగల ఎస్సార్ పెట్రోల్ బంక్ వద్ద బైక్ అదుపు తప్పడంతో మొగిలి బైక్ పై నుండి కిందపడ్డాడు. తలకు బలమైన రక్త గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడి భార్య భాగ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

'ప్రజాసేవ చేసేందుకే పోటీ'



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ప్రజాసేవ చేసేందుకే ఇబ్రహీంపట్నం ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ పద్మనాయక్ తెలిపారు. శుక్రవారం తన నామినేషన్ ను ఇబ్రహీంపట్నం ఎన్నికల అధికారి అనంతరెడ్డికి అందజేశారు. ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ గా బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి ఆ డివిజన్ ప్రజలకు ఉన్నత సేవలు అందించానని చెప్పారు. ఇబ్రహీంపట్నం అభ్యర్థిగా తన నామినేషన్ పత్రాలను సమర్పించానని అన్నారు. ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించాలని కోరారు. తనను గెలిపిస్తే అన్ని వేళలా ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలోనికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అనేక సమస్యలతో ఉన్నారని తెలిపారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేసినట్లు వివరించారు.

ముగిసిన నామినేషన్ల పర్వం





- తాండూరులో 28 మంది అభ్యర్థులు 37 నామినేషన్ల దాఖలు
- 13న నామినేషన్ల పరిశీలన
- 15న నామినేషన్ల ఉపసంహరణ
- తాండూరు ఎన్నికల అధికారి ఆర్డీవో శ్రీనివాసరావు

నవతెలంగాణ-తాండూరు

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం శుక్రవారంతో ముగిసింది. నియోజ కవర్గంలో అసెంబ్లీ ఎన్నికల నామినేష న్లను 28 మంది అభ్యర్థులు 37 నామినేషన్లను దాఖలు చేసినట్లు తాండూరు ఎన్నికల అధికారి ఆర్డిఓ శ్రీనివాసరావు తెలి పారు. నవంబర్ 13న నామినేషన్‌ల పరిశీలన, నవంబర్ 15న నామినేషన్ ల ఉపసంహరణ, నవంబర్ 30న ఎన్నికలు, డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం నామినేషన్లు జోరుగా దాఖ లయ్యాయి. 16 నామినేషన్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు. బహుజన్ ముక్తి పార్టీ నుంచి నేనావత్ హరి నాయక్, బ్లూ ఇండియా పార్టీ నుంచి విఠల్, ప్రజా వెలుగు పార్టీ నుంచి గుడిసే గోపాల్, బీఆర్ఎస్ నుంచి రోహిత్ రెడ్డి, భారత చైతన్య యువజన పార్టీ నుంచి ధర్మపురం రాంచంద్రయ్య, యువ తులసీ పార్టీ నుంచి అనిల్ నోముల, బీ.రాములు, జనసేన నుంచి నేమూరి శంకర్ గౌడ్, కాంగ్రెస్ నుంచి బుయ్యని మనోహర్ రెడ్డి, నవ్‌రంగ్ కాంగ్రెస్ నుంచి అవుటి శ్రీశైలం, స్వతంత్రులుగా బుయ్యని సత్యనారాయణ రెడ్డి, పి.రోహిత్ రెడ్డి, డి. మనోహర్ రెడ్డి, బొమ్మన బోయిన సుమంత్, అరవింద్‌లు నామినేషన్లు వేసినట్లు తెలిపారు. ఇందులో కొందరు డబుల్ సెట్లు వేశారని తెలిపారు.

ఓటమి భయంతోనే ఎమ్మెల్యే వర్గీయుల దాడి

- కాంగ్రెస్ నామినేషన్ ర్యాలీపై బీఆర్ఎస్ దాడి సిగ్గుచేటు
- ఓటర్లంతా బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయి
- కాంగ్రెస్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి
- రాళ్ల దాడిలో గాయపడిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు
- ఎమ్మెల్యేగా మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపు ఖాయం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మస్కు నరసింహ



నవతెలంగాణ-యాచారం

ఓటమి భయంతోనే ఎమ్మెల్యే కిషన్ రెడ్డి వర్గీయులు కాంగ్రెస్ ర్యాలీపై రాళ్ల దాడికి పాల్పడ్డారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ అన్నారు. శుక్రవారం యాచారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చిన ప్రజల ఆదరణ చూసి బీఆర్ఎస్ వర్గీయులు ఈ దాడికి తెగబడ్డారని విమర్శించారు. తమకు అధికారం లేకున్నా ప్రజల మధ్యనే ఉన్నామనీ, కానీ ఇలాంటి దాడులు చేయలేదని గుర్తు చేశారు. బంటి ప్రోద్భలంతో బీఆర్ఎస్ నాయకులు ఈ దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు. ప్రజలంతా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మార్పు కోరుకుంటున్నారని తెలిపారు. గులాబీ నాయకుల దాడిని ప్రజలంతా గమనిస్తున్నారని చెప్పారు. ఈసారి కారుకు ఓటర్లే గట్టి బుద్ధి చెబుతారని తెలియజేశారు. గులాబీ నాయకులు కాంగ్రెస్‌కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. నామినేషన్ కు ముందు మూడు రోజుల ముందే బీఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైస్ ఎంపీపీ శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపీపీలు రాచర్ల వెంకటేశ్వర్లు, జ్యోతి శ్రీను నాయక్, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ, సహకార సంఘం మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, నాయకులు అమృత సాగర్, ఉప్పల భాస్కర్, కోరే జగదీష్, గడల మల్లేష్, గులాం అక్బర్, ముచ్చర్ల సంపత్, వెంకట్ రెడ్డి, సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ రత్నం నామినేషన్







నవతెలంగాణ-చేవెళ్ల

బీజేపీ చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ రత్నం నామినేషన్ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై షాబాద్ చౌరస్తా నుంచి భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ బీజేపీకి పై స్థాయి నుంచి కింది స్థాయి వరకు కార్యకర్తలు బలంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లీడర్లు, డబ్బులతో నడుస్తుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యపై కుటుంబ పాలన, ప్రజా వ్యతిరేకత తీవ్రంగా ఉందన్నారు. తెలంగాణలో హంగ్ వచ్చే పరిస్థితి లేదని, కేసీఆర్ ప్రభుత్వంపై, పథకాలపై ప్రజలు కోపంగా ఉన్నారని, ఎవరికి వారు సర్వేలు చేయించుకుంటున్నారని మండిపడ్డారు. 5 రోజుల్లో గెలుపేవారిదో తేలిపోతుం దన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కాలే యాదయ్యను గ్రామాల్లోకి రానివ్వకుండా ప్రజలు తిరగబడుతున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాల్లో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్, పార్టీ మండల అధ్యక్షులు దేవర పాండురంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు భీమేందర్ రెడ్డి జంగారెడ్డి మల్లారెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, కృష్ణగౌడ్, కుంచం శ్రీనివాస్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గుడిపల్లి మధుసూదన్ రెడ్డి, బీజేవైఎం ఉపాధ్యక్షులు చేగూరి ప్రవీణ్ రెడ్డి , గుర్రాల మహేశ్వర్ రెడ్డి, శేరి బాల రెడ్డి, కృష్ణ మోహన్, దళిత మోర్చా అధ్యక్షుడు యర్రవల్లి అశోక్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బండారి చంద్రశేఖర్ రెడ్డి, ఉబ్బటి సత్యం, జయసింహ, నల్ల నవీన్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, పెద్దోళ్ల కృష్ణ, నరేష్, దామోదర్ చారి, అల్లాడ అభిషేకర్ రెడ్డి పాల్గొన్నారు.

చేవెళ్లలో అసెంబ్లీకి 13 నామినేషన్‌లు

నియోజకవర్గం ఎన్నికల అధికారి సాయిరాం



నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్లలో అసెంబ్లీకి 19 నామినేషన్‌లు వచ్చుయని చేవెళ్ల నియోజక వర్గం ఎన్నికల అధికారి సాయిరాం తెలిపారు. తెలంగాణ శాసనసభ ఎన్నికలు నేపథ్యంలో ఈనెలబ 3 నుంచి 10 వరకు 53-చేవెళ్ల (ఎస్. సి) అసెంబ్లీ నియోజకవర్గంలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ముగిసింది. ఈ ప్రక్రియలో భాగంగా శుక్రవారం మొత్తంగా (18) నామినేషన్లు దాఖలు కాగా అందులో (13) మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఈ నెల 3 నుంచి 10 వరకు మొత్తంగా దాఖలు అయిన నామినేషన్లు (38) కాగా, (19) మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

1. ముప్పిడి స్టాలిన్ రవీంద్ర మహారాజ్- ధర్మ సమాజ్ పార్టీ 2, మేకల శ్రీనివాస్-ఇండియా ప్రజాబంధు పార్టీ 3, భీంభరత్ పామెన - భారత జాతీయ కాంగ్రెస్ 4, మద్దెల నర్సిములు - యుగ తులసి పార్టీ 5, బేగరి రాఘవేందర్-అలియన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రీఫామ్స్ పార్టీ 6, కాలే శ్రీకాంత్ - స్వతంత్ర అభ్యర్థి 7, తొండుపల్లి రాజు - బహుజన్ సమాజ్ పార్టీ 8, కాలె యాదయ్య - భారత్ రాష్ట్ర సమితి 9, కె. ఎస్. రత్నం- భారతీయ జనతా పార్టీ 10, బెండ్ల నర్సిములు - స్వతంత్ర అభ్యర్థి 11, కొత్త రవీందర్- స్వతంత్ర అభ్యర్థి 12, తుడుము పాండు-స్వతంత్ర అభ్యర్థి 13, పామెన అమృత - భారత జాతీయ కాంగ్రెస్ నామినేషన్‌లు వేయడం జరిగింది. రహదారిపై 100 మీటర్ల దూరంలో భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. చేవెళ్ల పోలీస్ స్టేషన్ సమీపంలో, ఆర్అండ్ బీ గెస్ట్ హౌ వద్ద, చేవెళ్ల ఎంపీడీవో కార్యాయలం సమీపంలో మూడు చోట్ల భారీ కేడ్లు ఏర్పాటు చేసి పోలీసులు విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐ లక్ష్మారెడ్డి నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.



కార్యకర్తలే నా బలం, బలగం

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి

గాయపడిన కార్యకర్తలను పరామర్శ

నవతెలంగాణ-ఆదిభట్ల

నామినేషన్ సందర్భంగా గాయాలపాలైన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి పరామర్శించారు. ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని ఎంపీ పటేల్‌గూడాలో నామిషనేషన్ కార్యక్రమంలో గురువారం సాయంత్రం బీఆర్ఎస్ నాయకుల దాడిలో గాయపడిన మాజీ జడ్పీటీసీ పాశంలక్ష్మీపతిగౌడ్, పొట్టి రాం కల్యాణ్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ, కొయ్యడ శ్రీనివాస్, బోగిడి నరసింహను కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ 'నా ప్రాణాలు పణంగా పెట్టి మిమ్మల్ని కాపాడుకుంటాననీ, ఎవ్వరూ అధైర్య పడవద్దని' భరోసా కల్పించారు. మీ అందరి సహకారం, ఆశీస్సులతోనే తాను నామినేషన్ వేయగలిగానని తెలిపారు. కార్యకర్తలే పార్టీకి బలం, బలగం అంటూ వారికి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో ఇబ్రహీంపట్నం జడ్పీటీసీ మహిపాల్, కొత్త కుర్మ శివకుమార్, పొట్టి ఐలయ్య, ఆదిభట్ల మున్సిపాలిటీ కౌన్సిలర్ కామాండ్ల యాదగిరి, కార్యకర్తలు ఉన్నారు.

మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపును ఆపలేరు

వార్డు కౌన్సిలర్ వనం శ్రీనివాస్



నవతెలంగాణ-ఆదిభట్ల

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపును ఎవ్వరూ ఆపలేరని కౌన్సిలర్ వనం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్‌లో బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్ లో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి భారీ ర్యాలీతో నామినేషన్ వేయడానికి వెళ్లుతున్న క్రమంలో కాంగ్రెస్ కిరాయి గుండాలతో తమ కార్యకర్తలపైన దాడి చేయించడం దారుణమన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి అరాచక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోపగళ్ళ మహేందర్, కోల నగేష్, నారని మౌనిక సుధాకర్, ఆదిభట్ల మున్సిపాలిటీ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు, గోపగల్ల బాబులు, కల్వకొలు రవీందర్ రెడ్డి (మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఇబ్రహీంపట్నం), మాజీ సర్పంచ్ మేకల వెంకట్ రెడ్డి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలే

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎస్ రత్నం సతీమణి ప్రమీల



నవతెలంగాణ-షాబాద్

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు కుటుంబ పార్టీలేనని అందుకే బీజేపీని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే బీజేపీ అభ్యర్థి రత్నం సతీమణి ప్రమీల అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్గొండగూడ, ఆస్పల్లిగూడ గ్రామాల్లో బీజేపీ అభ్యర్థి రత్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం 70 ఏండ్ల పాలనలో పేదల బతుకులు ఏమి మార్చలేదన్నారు. 10 ఏండ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ దోచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందేమిలేదనీ ఎద్దేవా చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, నాయకులు మాణయ్య, నారాయణ, మహేష్, రవిగౌడ్ ఉన్నారు.

అభివృద్ధిని ఓర్వలేకనే కాంగ్రెస్ దాడులు

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- నందివనపర్తి, చౌదర్పల్లి, ధర్మన్నగూడ, చింతుండ్లల్లో ఎన్నికల ప్రచారం
- నంది వనపర్తిలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు

నవతెలంగాణ-యాచారం

పదిహేనేండ్లుగా తాను చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తిలో తమ గెలుపుకు సెంటిమెంట్‌గా భావించే కిషన్ రెడ్డి నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించగా నంది వనపర్తి ప్రజలంతా ఆయనకు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, నంది వనపర్తి మాజీ సర్పంచ్ రాజు నాయక్‌లు గజమాలతో మంచిరెడ్డి కిషన్ రెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం మండల పరిధిలోని మొదటిరోజు బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో నందివనపర్తి మీదుగా చౌదర్పల్లి, ధర్మన్నగూడ, చిన్న తుండ్ల, అయ్యవారిగూడ, సింగారంల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం



జోరుగా సాగింది. ఓటర్లంతా ఆయనకు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ తమకు వస్తున్న ఆదరణను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక దాడులకు ఉచిగొలుపుతున్నారని విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న ఇబ్రహీంపట్నం గడ్డమీద కాంగ్రెస్ చిచ్చు పెడుతుందని ఆరోపించారు. ప్రశాంతంగా ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి నామినేషన్ వేయడానికి వెళ్లుతుంటే కావాలని కాంగ్రెస్ దాడులకు పాల్పడి, ఎంతోమంది కార్యకర్తల పైన రాళ్లరువి గాయపరిచారని ఆయన పేర్కొన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించిన నాలుగోసారి తన గెలుపును ఎవరూ ఆపలేరని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల తీరును నియోజకవర్గ ప్రజలంతా గమనిస్తున్నారని తెలియజేశారు. 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏమి ఒరగపెట్టిందో తెలుసునని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి గ్రామాలలో తిరిగే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇలాంటి దాడులకు ఉసిగొలిపితే చూస్తూ ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా మరోసారి తనకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి కిషన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష, సహకార సంఘం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి, సర్పంచ్ కంబాళ్లపల్లి ఉదయశ్రీ, ఎంపీటీసీ వర్త్యవత్ రజిత రాజు నాయక్, సర్పంచులు బండిమీది కృష్ణ మాదిగ, నాయిని నర్సిరెడ్డి, చిగురంత శ్రీనివాస్ రెడ్డి, సామర్తి సబిత, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తాండూరు

శ్రీ కట్ట మైసమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలపై నిరంతరం ఉండాలని జిల్లా జడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు.శుక్రవారం తాండూర్ పట్టణం ఆదర్శనగర్ పాతకుంట ప్రాంగణంలో వెలిసిన శ్రీ కట్ట మైసమ్మ ఆలయం లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళల తో కలిసి శ్రీలలిత సహస్రనామ పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ ప్రమాదని రెడ్డి మహిళలకు పసుపు కుంకుమలను వాయనాలుగా అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్త్య విటల్ నాయక్, కమిటీ సభ్యులు శ్రీ లలితా పారాయణ కమిటీ మహిళా సభ్యులు లావణ్య, భ్రమరాంబ, స్వాతి ,అనిత ,లావణ్య, జయ శ్రీ, జయ నాగమణి, సుశీల, శ్రీ వాణి, అన్నపూర్ణ, ఉమా, కట్ట మైసమ్మ మహిళా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.





పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా

- బీజేపీ నేత గజ్జల యోగానంద్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ కోసం తన అభ్యర్థిత్వం పట్ల తన మీద నమ్మకంతో కార్యకర్తలు తనకు ఇచ్చిన మద్దతు, వారి అంకితభావానికి తన హృదయపూర్వక ధన్యవాదా లు తెలియజేస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గజ్జల యోగానంద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని తెలిపారు. తన ప్రయాణంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించారని, స్వయంసేవకుడిగా, మన సందేశాన్ని వ్యాప్తి చేయడం, పార్టీ కార్యక్రమాలకు హాజరవడం లేదా ప్రోత్సాహకరమైన పదాలను అందించడం ద్వారా వారి సహకారం అమూల్యమైనదని అన్నారు. కార్యకర్తల ఉత్సాహం, కృషి మన ప్రచారాన్ని బలోపేతం చేయడమే కాకుండా వ్యక్తిగతంగా తనకు స్ఫూర్తినిచ్చాయని అన్నారు. వారి మద్దతు నిరంతరం ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

హస్తం గుర్తుకే ఓటు వేయాలి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

హస్తం గుర్తుకే ఓటు వేసి, తనను గెలిపించాలని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ కోరారు. శుక్రవారం ప్రజాయ్ సిటీ, నానకరాంగూడలో క్రీక్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రచారం నిర్వహించారు. తనను మళ్లీ గెలిపించాలని కోరారు.

మియాపూర్ డివిజన్‌లో...

మియాపూర్ డివిజన్ పరిధిలోని బీ .కే ఎనక్లేవ్ లో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ప్రచారం జగదీశ్వర్ గౌడ్ కూతురు వీ.హారిక ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. హస్తం గుర్తుకు ఓటేసి తన తండ్రిని గెలిపించాలని కోరారు.



విద్యార్థులు కొత్త విషయాలపై అవగాహన పెంచుకోవాలి

- ఉజ్వలభవిష్యత్తు కోసం నారాయణ విద్యాసంస్థలు ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు



నవతెలంగాణ-మియాపూర్

నేటి పోటీ ప్రపంచంలో ఎలా స్థిరపడాలని సతమతమవుతూ, సందిగ్ధంలో జీవిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు కూకట్‌పల్లి జోన్ నారాయ ణ విద్యాసంస్థల యాజమాన్యం, ఏజీఎం వేణు గోపాల్‌రావు ఆధ్వర్యంలో అవగాహనా సదస్సును ఏర్పాటు చేశారు. ఎండీ జీసీఓస్, ఈలైపీ మాదీనా గూడలోని కినరా గ్రాండ్ హోటల్‌లో ఈ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా విజయ్ టెక్కి నారాయణ జీఓ స్కూల్స్ మాట్లాడుతూ భవిష్య ప్రణాళిక ఎలా ఉండాలి, 10వ తరగతి తర్వాత ఎలాంటి విద్యను అభ్యసించాలి, ఎక్కువ అవకాశాలు ఏ విభాగంలో ఉంటాయి, ఏది సులభం, ఏది కష్టతరం, జీవితంలో ఎప్పుడు ఉన్నతమైన స్థాయిలో స్థిరపడి, సఫలీకతం అవ్వగలము, అనే అంశాల గురించి చాలా స్పష్టంగా వివరించారు. ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ 'విద్యార్థుల జీవన ప్రగతికి వారి అభిరుచులు తోడైతే జీవితం సుఖమయం' అని అన్నారు. ఉన్నత విలువలతో కూడిన విజ్ఞానవంతమైన సమాజం కావాలంటే విద్యార్థులు వేసే ప్రతి అడుగు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. తల్లిదండ్రుల, విద్యార్థుల సందేహాలకు, ప్రశ్నలకు పాఠశాల ప్రధాన అధ్యాపక బృందం సమాధానాలను అందించింది. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ ఏజీఎం కూకట్‌పల్లి జోన్, విజయ్ టెక్కి కోర్ డీన్స్, ప్రిన్సిపల్స్, రీజినల్ ఇన్‌చార్జిలు, ఏఓలు, సాఫ్ట్ స్కిల్స్ బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఆధునిక విద్యకు ఆద్యుడు, సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు పునాదులు వేశారని ఆచార్య కృష్ణయ్య రావుల అన్నారు. శుక్రవారం జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాయదుర్గ ప్రభుత్వ జూనియర్ కళాశాల, మధురానగర్‌లో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య కృష్ణయ్య రావుల హాజర య్యారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదినమైన నవంబరు 11వ తారీఖును 2008వ సంవత్సరం నుంచి జాతీయ విద్యా దినోత్సవంగా ప్రతి సంవత్సరం ఒక నినాదంతో జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంవత్సరపు నినాదం 'విద్యకు ప్రాధాన్యత ఇచ్చే అంశాలపై ప్రజలలో పెట్టుబడి పెట్టడం'. విద్యా దినోత్సవాన్ని విద్య ఆవశ్యకత, ప్రయోజనాలు, దేశ, వ్యక్తిగత ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ప్రజలలో అవగాహన పెంచుట మరియు సంపూర్ణ అక్షరాస్యత సాధించుటయే దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.వెంకన్న, బి.రాఘవేందర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు విష్ణు ప్రసాద్, జనార్ధన్, అమ్మయ్య చౌదరి, బాలన్న, తదితరులు పాల్గొన్నారు.

రంగనాథ్ స్వామి ఆలయంలో గంగాధర్ రెడ్డి పూజలు



నవతెలంగాణ-శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా రవికుమార్ యాదవ్ నామినేషన్ వేయనున్న సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శుక్రవారం గోపనపల్లిలోని రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా మసీద్ బండ కు వెళ్ళారు.